# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
18-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 1

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




గ్రేటర్ ప్రజలకు

## గుడ్ న్యూస్!

ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90% రాయితీ

ఈనెల 31 వరకు ఛాన్స్

భారీగా తగ్గనున్న బకాయిలు

పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న జీహెచ్ఎంసి

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణ రైతులకు శుభవార్త!

ఈనెల 22న రైతు భరోసా

ఏప్రిల్ చివరి వరకు

మూడు విడతల్లో సాయం

రైతుల్లో హర్షం

“ రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త చెప్పింది. ఎప్పుడెప్పుడా అని రైతులు ఎంతగానో ఎదురు చూస్తున్న రైతు భరోసా నిధుల విడుదలపై స్పష్టత వచ్చింది. సుదీర్ఘ చర్చల అనంతరం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. “



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్. ఈనెల 22న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కానున్నాయి. మొత్తం కోటి 50 లక్షల ఎకరాలకు సంబంధించి

- మిగతా 2వ పేజీలో

## బిఆర్ఎస్ కు 'డ్రగ్స్' కలవరం!







ఆత్మ రక్షణలో గులాబీ పార్టీ

ప్రచారాస్త్రంగా కాంగ్రెస్

సభలో గట్టి యుద్ధమే

గులాబీ పార్టీకి కొత్త సమస్య వచ్చి పడింది. డ్రగ్స్ కేసులో పట్టుబడ్డారు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి. ఆ వ్యవహారం నుంచి బయటపడడం ఎలా అని బిఆర్ఎస్ మల్లు గుల్లాలు పడుతోంది. సరిగ్గా బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల సమయంలోనే ఈ ఘటన జరగడం కాంగ్రెస్ పార్టీకి ప్రచార అస్త్రంగా మారింది. రేవంత్ రెడ్డి పాలనను.. ఆయన విధానాలను ఎండగట్టాలని నిర్ణయించుకుంది బిఆర్ఎస్. కానీ ఇప్పుడు రోహిత్ రెడ్డి వ్యవహారంతో ఒక్కసారిగా నీరు గారి పోయింది.

“ **క్రైమ్ మిర్రర్ : తెలంగాణ బ్యూరో:** రేవంత్ సర్కారును నిలదీసేందుకు ప్రయత్నిస్తే.. అది తమకే రివర్స్ అవుతుందన్న ఆందోళన ఆ పార్టీలో కనిపిస్తోంది. డ్రగ్స్ భూతాన్ని ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై తర్జనభర్జన సాగుతోంది ఆ పార్టీలో. ఒక్క డ్రగ్స్ మాత్రమే కాదు.. కాల్పుల ఘటన కూడా కుదిపేస్తోంది గులాబీ పార్టీకి.

**పట్టు బిగించాలని చూసినా..**

ఇటీవల జరుగుతున్న పరిణామాలతో పట్టు బిగించాలని గులాబీ పార్టీ భావించింది.

- మిగతా 2వ పేజీలో

జగన్ కు ఆ కుటుంబం

## షాక్!


వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మేకపాటి కుటుంబం గుడ్ బై

త్వరలో టిడిపిలో చేరిక?

నెల్లూరులో పట్టున్న కుటుంబం గా గుర్తింపు



**క్రైమ్ మిర్రర్, ఏపీ:** వైయస్ జగన్మోహన్ రెడ్డి కి షాక్ తప్పదా? మరో ఫ్యామిలీ ఆ పార్టీకి గుడ్ బై చెప్పనుందా? తెలుగుదేశం పార్టీలో చేరనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతుందన్న ప్రచారం నడుస్తోంది.



## చంద్రబాబు బాటలో కెసిఆర్!



డ్రగ్స్ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి నోటీసులు

ఇటీవల తెలంగాణలోని మోయినాబాద్ ఫామ్ హౌస్ లో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు పట్టుబడ్డారు. ఒకవైపు డ్రగ్స్, మరోవైపు తుపాకీ కాల్పులు కలకలం సృష్టించాయి. మరీ ముఖ్యంగా ఏపీలో అధికార టిడిపి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ డ్రగ్స్ తీసుకున్నట్లు తేలడం సంచలనం సృష్టించింది. ఇది తెలుగుదేశం పార్టీ మెడకు చుట్టుకుంది.

వారం రోజుల్లో సమాధానం చెప్పాలని సూచన

ముందే స్పందించిన టిడిపి నాయకత్వం

పార్టీ ఎంపీకి నోటీసులు

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

ఈ ఘటనపై పోలీసులు లోతైన విచారణ చేపడుతున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు షోకాజ్ నోటీస్ జారీచేసింది. ఐదు రోజుల్లో దీనిపై సమాధానం చెప్పాలంటూ స్పష్టం చేసింది. అంతవరకు పార్టీ కార్యక్రమాలకు

- మిగతా 2వ పేజీలో



## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- మిగతా 2వ పేజీలో

## దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే

పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం

ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ: ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు



## టిడిపిలోకి ఆ మాజీ మంత్రి!

కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం కరణం బలరాం తీవ్ర నిర్ణయం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై..త్వరలో సైకిల్ గూటికి..

**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో:** తెలుగుదేశం పార్టీలో చేరేందుకు మరో మాజీమంత్రికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం.

## అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

4లో

కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి

దాడిలో 400 మంది మృత్యువాత

మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం

దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం

**కాబూల్, (క్రైమ్ మిర్రర్):** అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని..



## గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

విలువలు,విశ్వసనీయత మీద పుట్టిన వైఎస్సార్‌సీపీ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కూటమి

మన పాలనలో క్యాలండర్ ప్రకారం హామీల అమలు

గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి

మనం మంచి చేశాం కనకనే ప్రతి ఇంట్లో పాలనపై చర్చ

ఇక మిగిలి ఉన్నది రెండేళ్లే...చివరి ఏడాది ఎన్నికలు

మధ్యలో నా పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం తెస్తా

మరింత పట్టుదలగా మనం ప్రజల్లోకి వెళ్లగలగాలి

ఒంగోలు పార్టీ కేడర్‌తో సమావేశంలో వైఎస్ జగన్



## ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు

ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్

అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల





# బిఆర్ఎస్ కు 'డ్రగ్స్' కలవరం!

(మొదటి పేజీ తరువాయి)

ఎలాగైనా అధికార కాంగ్రెస్ పార్టీని ఇరికించాలని చూసింది. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఫెయిల్యూర్సును ఎండగట్టాలని గట్టిగానే నిర్ణయించుకుంది. అయితే ఇప్పుడు డ్రగ్స్ వ్యవహారం అనేది తిరిగి కాంగ్రెస్ పార్టీకి అస్త్రంగా మారింది. ఈ అంశాన్ని తీసుకుని అసెంబ్లీలో గులాబీ పార్టీని ఇరకాటంలో పెట్టాలని కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ గా నిర్ణయించింది. అయితే ఇప్పుడు ఆత్మరక్షణలో పడింది బిఆర్ఎస్ పార్టీ. ఆ పార్టీ నేతల మధ్య ఆసక్తికర చర్చ నడుస్తోంది. వాస్తవానికి ఈ వ్యవహారం వెలుగులోకి రాక మునుపు గులాబీ పార్టీ గట్టి దూకుడు కనబరచాలని నిర్ణయించుకుంది. సర్కారును ఇబ్బంది పెట్టాలని కూడా నిర్ణయించుకున్నారు ఆ పార్టీ నేతలు. కానీ రోహిత్ రెడ్డి డ్రగ్స్ వ్యవహారం పూర్తిగా రివర్స్ చేసింది.

**గతంలో కూడా ఆరోపణలు..**

వాస్తవానికి గత ఏడాది అసెంబ్లీ సమావేశాలు ముందు కూడా రోహిత్ రెడ్డి పై డ్రగ్స్ ఆరోపణలు వచ్చాయి. కానీ అప్పట్లో ఆ అంశం తెరమరుగు అయ్యింది. పెద్దగా హైలెట్ కాలేదు. ఇప్పుడు మాత్రం అలా కాదు. ఏకంగా పోలీసులపైనే కాల్పులు జరపాలని ఆయనే ప్రోత్సహించినట్టు ఆరోపణలు రావడం.. డ్రగ్స్ పాజిటివ్ కూడా కావడంతో కేసు బలంగా మారింది. దీంతో ఈ అంశాన్ని మరింత లోతుగా తీసుకెళ్లాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని గులాబీ పార్టీతో ముడిపెట్టి గట్టిగానే కొట్టాలని డిసైడ్ అయింది కాంగ్రెస్.

**అడ్డంగా బుక్కైన గులాబీ పార్టీ..**

రోహిత్ రెడ్డి వ్యవహారంతో పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయింది బీఆర్ఎస్. ఇప్పుడు ఆత్మరక్షణ అనేది ఆ పార్టీకి అత్యవసరం. అందుకే రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని పార్టీకి అంటకుండా చూసుకోవడం పై ఇప్పటికే కేటీఆర్ ఒక ప్రకటన చేశారు. అది వ్యక్తిగత వ్యవహారమని.. పార్టీకి సంబంధం లేదని చెప్పుకొచ్చారు. తద్వారా అసెంబ్లీలో సైతం ఇదే వాదనను వినిపించనున్నట్లు స్పష్టం చేశారు కేటీఆర్. మరోవైపు ప్రభుత్వంపై కూడా ఎదురు దాడి చేసేందుకు సిద్ధపడుతోంది బీఆర్ఎస్. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం ముందుగానే గుర్తించాలి కదా? అంతా అయిపోయిన తర్వాత దాడులు చేయడం ఏమిటి? అనే అంశాలను మరింత హైలెట్ చేయాలని చూస్తోంది. అయితే ఈ వ్యవహారంలో పార్టీకి ఎంత డ్యామేజ్ జరగాలో అంతలా జరిగిపోయింది. ఇప్పుడు ఏం చేసినా కష్టమని గులాబీ పార్టీ నేతలు అంతర్గత చర్చల్లో వ్యాఖ్యానిస్తున్నారు. అయితే సభలో మాత్రం ఈ అంశం హైలెట్ కావడం తప్పదు.

# ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

(మొదటి పేజీ తరువాయి)

విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం ఉద్యోగ వర్గాలను వంచించడమేనని ఆయన విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి 27 నెలలు కావస్తున్నా ఇంకా పత్తా లేదని, అలాగే 5 డీఏలు బాకీ ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. కేవలం సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో అత్యంత దయనీయంగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి పలు ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులు లేక, తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం ఎదురుచూస్తూ ప్రాణాలు వదిలిన ఘటనలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. 60 లక్షల రూపాయల వరకు బెనిఫిట్స్ రావాల్సిన ఇన్స్పెక్టర్లు, హెడ్ మాస్టర్లు అప్పుల ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలోనూ ప్రభుత్వం మాట తప్పిందని కేటీఆర్ మండిపడ్డారు. గత ఏడాది జూన్ 2న ప్రారంభిస్తామన్న 'రాజీవ్ యువ వికాసం' పథకం ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఎద్దేవా చేశారు. తన పార్టీ అధిష్టానానికి వెయ్యి కోట్లు ఇచ్చే సత్తా ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి, రాష్ట్రం కోసం కష్టపడి పనిచేసిన ఉద్యోగులకు , భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ ప్రక్రియను వేగవంతం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త!

(మొదటి పేజీ తరువాయి)

రైతుల ఖాతాల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు జమ చేయడానికి రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇది నిజంగా తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్. చాలా రోజులుగా సాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో ఐదు రోజుల్లో రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ కానుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయం పై ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతులు.

**కొత్త దరఖాస్తులకు సైతం..**

కేవలం రైతు భరోసా మాత్రమే కాదు మరో తీపికబురు చెప్పింది రేవంత్ సర్కార్. ఇప్పటివరకు పంట పెట్టుబడి సాయం అందని రైతులు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. కొత్తగా భూమి పట్టా పొందిన వారికి ప్రభుత్వం ఈ ఛాన్స్ ఇచ్చింది. 2026 ఫిబ్రవరి 28 లోపు పట్టా పొందిన రైతులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత కలిగిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలతోపాటు రైతు భరోసా అప్లికేషన్ ఫారం లో పూర్తి వివరాలు నింపి దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామాల్లో వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచిస్తున్నారు అధికారులు.

**సీఎం రేవంత్ చేతుల మీదుగా..**

ఈనెల 22న సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో 70 లక్షల మంది రైతులకు సంబంధించి.. ఎకరంలోపు ఉన్నవారికి 3,590 కోట్లు బదిలీ చేయనున్నారు సీఎం రేవంత్. 20 రోజులకు రెండో విడతలు మరో 2650 కోట్లు జమ చేస్తారు. ఏప్రిల్ చివర్లో మిగిలిన రైతులకు మూడో విడత సాయం చేయాలని నిర్ణయించారు. రైతు భరోసా పథకం కింద ఎకరానికి ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం లభిస్తుంది. ఈ మొత్తం రెండు దఫాలుగా ప్రభుత్వం ఇస్తుంది. ఒక్కోసారి 6000 రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతూ ఉంటుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది.

# గ్రేటర్ ప్రజలకు గుడ్ న్యూస్!

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు గుడ్ న్యూస్. ఈ మేరకు జిహెచ్ఎంసి ఒక అద్భుత అవకాశాన్ని కల్పించింది. పెండింగ్లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో ఏకంగా 90% రాయితీని ప్రకటించింది. వన్ టైం సెటిల్మెంట్ పథకం కింద ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్లు జిహెచ్ఎంసి ప్రత్యేక ప్రకటన చేసింది. ఈ నెల చివరి వరకు అంటే మార్చి 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. పన్ను చెల్లింపు దారులు ఈ 15 రోజుల్లో పూర్తి తమ బకాయిలను క్లియర్ చేసుకుంటేనే భారీగా వడ్డీ భారం తగ్గనుంది. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఇది నిజంగా మంచి వార్త. చక్కటి అవకాశం కూడా.

**పెరిగిన వసూళ్లు..**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఏడాది ఆస్తిపన్ను వసూలు భారీగా జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే సమయానికి రూ.1984 కోట్ల రూపాయలు వసూల్ అయింది. ఈ ఏడాది మాత్రం అదే సమయానికి రూ.2186 కోట్లు వసూలు అయింది. నగరంలో మొత్తం 28.08 లక్షల మంది పన్ను చెల్లింపు దారులు ఉన్నారు. ఇప్పటివరకు 16.80 లక్షల మంది పన్నులు చెల్లించారు. దీంతో పన్నులను మరింత వేగవంతం చేసేందుకు.. మొండి బకాయిల వసూలుకు గాను ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఈ వడ్డీ రాయితీ ప్రకటించింది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఇంకా బకాయిలు ఉన్నవారు మీ సేవ కేంద్రాలు, జిహెచ్ఎంసి వెబ్సైట్ లేదా ఎఎ +నవీజ మొబైల్ యాప్ ద్వారా సులభంగా ఆన్లైన్లో చెల్లింపులు చేయవచ్చు.

**పారిశుద్ధ్యం పై ప్రత్యేక డ్రైవ్..**

మరోవైపు సుందరనగరం పై దృష్టి పెట్టింది జిహెచ్ఎంసి. నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక డ్రైవ్ లను కూడా నిర్వహిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మార్చి 6 నుంచి 16 వరకు నగరవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగాయి. చెత్తాచెదారం తొలగించడం, ఫైళ్ల క్లియరెన్స్, ఈ వేస్ట్ సేకరణ వంటి కార్యక్రమాలను 150 డివిజన్లలో అమలు చేశారు. అయితే శతశాతం పన్నులు వసూలు లక్ష్యంగా ముందుకు సాగుతోంది జిహెచ్ఎంసి. వన్ టైం సెటిల్మెంట్ స్కీం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్నంగా ప్రచారం చేస్తోంది. ఇప్పటికే బస్సు షెల్టర్లు, ఎఫ్ఎం రేడియో, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు కూడా ఇస్తున్నారు. రేపటి నుంచి నగరంలోని సినిమా థియేటర్లలో ప్రత్యేక ప్రదర్శనలు కూడా చేయనున్నారు.

# చంద్రబాబు బాటలో కెసిఆర్!

దూరంగా ఉండాలని ఆదేశించింది. అయితే ఇప్పుడు చంద్రబాబు బాటలోనే కెసిఆర్ నడుస్తుండడం విశేషం.

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఫామ్ హౌస్ లో..**

మొయినాబాద్ లో గులాబీ పార్టీ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సొంత ఫామ్ హౌస్ లో పార్టీ జరిగింది. దీనికి ఏపీకి చెందిన ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. సమాచారం అందుకున్న తెలంగాణ పోలీసులు ఈ పార్టీని భగ్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై అక్కడ కాల్పులకు తెగబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏపీ ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ పేరు బయటకు రావడం ప్రకంపనలు రేపుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో టిడిపి నాయకత్వం ఆయనపై చర్యలకు ఉపక్రమించింది. నోటీసులు జారీ చేయడమే కాకుండా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. అయితే ఇప్పుడు బీఆర్ఎస్ సైతం అదే నిర్ణయం తీసుకుంది. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి షోకాజ్ నోటీసులు పంపింది. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణ పూర్తయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. విచారణ ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొంది.

**రెండు పార్టీల మధ్య రాజకీయ విభేదాలు..**

తెలుగుదేశం పార్టీతో బిఆర్ఎస్కు రాజకీయ వైరుధ్యం ఉంది. ఇది చాలా సందర్భాల్లో కూడా స్పష్టమైంది. తెలుగుదేశం పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు కేసీఆర్. అప్పటినుంచి చంద్రబాబుతో తీవ్ర విభేదాలు ఏర్పడుతూ వచ్చాయి. అయితే రాష్ట్ర విభజనతో కెసిఆర్ తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యారు. నవ్యాంధ్రప్రదేశ్ కు చంద్రబాబు సీఎం అయ్యారు. అయితే వీరి రాజకీయ విభేదాలు నడుస్తూ వచ్చాయి. ఏపీలో చంద్రబాబుకు వ్యతిరేకిగా ఉన్న జగన్ కేసీఆర్కు మిత్రుడు. తెలంగాణలోని కెసిఆర్ కు వ్యతిరేకి అయిన రేవంత్ రెడ్డి చంద్రబాబుకు సన్నిహితుడు. గత పుష్కర కాలంగా ఎత్తుకు పైఎత్తులు సాధిస్తూ వచ్చారు ఇటు చంద్రబాబు, అటు కేసీఆర్. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీతో విభేదిస్తోంది గులాబీ పార్టీ. ఇటువంటి సమయంలో ఆ రెండు పార్టీలకు చెందిన నేతలు కలిసి డ్రగ్స్ లో ఇరుక్కున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ ముందుగా స్పందించి నోటీసులు జారీచేసింది. విచారణకు ఆదేశించింది. అయితే గులాబీ పార్టీ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగింది. ఎట్టకేలకు విమర్శలు రావడంతో తెలుగుదేశం పార్టీ అనుసరించిన విధానాన్ని గులాబీ పార్టీ అనుసరించింది.

# నందిని సిధారెడ్డికి సీఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం-2025 లభించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నందిని సిధారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కరోనా మహమ్మారి కాలంలో మానవాళి ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను అనిమేష కవితా సంపుటిలో హృద్యంగా తెలియజేసిన మానవతావాది సిధారెడ్డి అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో అక్షరాలను ఆయుధాలుగా మలిచి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని వ్యాప్తి చేసిన ఘనత సిధారెడ్డికి దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.

# టిడిపిలోకి ఆ మాజీ మంత్రి!

తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగి అనూహ్య పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు సదరు నేత. కానీ ఇప్పుడు మాతృ పార్టీలోకి చేరేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ కొలిక్కి రావడం లేదు. ఎట్టకేలకు ఆయనకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలుస్తోంది. ఇంతకీ ఎవరు ఆ నేత అంటే మాజీ మంత్రి కరణం బలరామకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం నడుస్తోంది. త్వరలో ఆయన కుమారుడితో కలిసి సైకిల్ ఎక్కడం ఖాయమని ప్రచారం సాగుతోంది. ఇందుకు సంబంధించి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా తెలుస్తోంది.

**సీనియర్ మోస్ట్ లీడర్..**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సీనియర్ మోస్ట్ లీడర్ కరణం బలరామకృష్ణమూర్తి. ఇందిరా కాంగ్రెస్ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి తెలుగుదేశం పార్టీలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు కరణం బలరాం. 1977లో ఇందిరా గాంధీ పై జరిగిన దాడిని అడ్డుకోవడంలో క్రియాశీలకంగా వ్యవహరించి ఆమె అభిమానాన్ని పొందారు. అలా 1978లో ఇందిరా కాంగ్రెస్ తరపున టికెట్ సాధించి ఎమ్మెల్యేగా గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరణం బలరాం పార్టీ మారక తప్పలేదు. అయితే 2024 ఎన్నికల్లో తన కుమారుడ్ని వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయించారు. ఓటమి తర్వాత ఇప్పుడు కుమారుడి భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

**ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపు..**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం అంటే ముందుగా గుర్తొచ్చే పేరు కరణం బలరాం. ఆ పార్టీ తరఫున ఏకంగా ఐదుసార్లు గెలిచారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. 1999లో ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా కూడా గెలిచారు. 2019లో చంద్రబాబు ఆదేశాలతో చీరాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. జగన్ ప్రపంచాన్ని సైతం తట్టుకుని నిలబడ్డారు. అయితే గెలిచిన కొద్ది రోజులకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. 2024 ఎన్నికల్లో తాను తప్పుకొని కుమారుడు వెంకటేష్ కు వైసీపీ టికెట్ ఇప్పించుకున్నారు. ఆ ఎన్నికల్లో కుమారుడు ఓడిపోయారు. వైసీపీలో ఉంటే తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఉండదని భావించి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

**చంద్రబాబుకు సమకాలీకుడు..**

ఏపీ సీఎం చంద్రబాబుకు సమకాలీకుడు కరణం బలరాం. మొన్నటి ఎన్నికల్లో కూటమి గెలిచిన తర్వాత ఓ శుభకార్యంలో సీఎం చంద్రబాబును కలుసుకున్నారు. ఏకాంతంగా చర్చలు జరిపారు. అప్పుడే ఆయన టిడిపిలో చేరుతారని పెద్దగా ప్రచారం నడిచింది. అయితే ప్రకాశం జిల్లాలో టిడిపి క్యాడర్ అందుకు అంగీకరించకపోవడంతో అప్పట్లో బ్రేక్ పడింది. అయితే ఇప్పుడు రాష్ట్రస్థాయిలో నిర్ణయం జరిగిపోయిందని.. త్వరలో కరణం బలరాం తన కుమారుడితో కలిసి టిడిపిలో చేరడం ఖాయమని తెలుస్తోంది. మరి ఆ ప్రచారంలో నిజం ఎంత ఉందో తెలియాలి.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# హత్నూరలో బీజేపీ ఫైర్... హామీలపై ప్రభుత్వాన్ని ఎండగట్టిన నేతలు

కాంగ్రెస్ హామీలు గాలికొదిలేశారన్న విమర్శలు

జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగుల మోసం

రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మభ్యపరుస్తున్న ప్రభుత్వం

పెన్షన్లలో నిర్లక్ష్యం... అర్హులకు న్యాయం ఎక్కడ?

భూభారతి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు

గ్రామాల్లో దారుణ స్థితిలో మౌలిక సదుపాయాలు

ప్రజా సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్

ధృవీకరణ పత్రాల జారీలో భారీ జాప్యం తగదు: నాగప్రభు గౌడ్



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మార్చి 17:** హత్నూర మండల కేంద్రంలో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా నిరసన చేపట్టడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలుకు డిమాండ్ చేస్తూ మంగళవారం హత్నూర మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి పేరుతో మోసం చేశారని, రైతులకు రైతు భరోసా అమలు చేయకుండా మభ్యపెడుతున్నారని అన్నారు. మండలంలో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సమయానికి అందక అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. అలాగే వృద్ధులు, వితంతులు, దివ్యాంగుల కు రెండేళ్లుగా కొత్త పెన్షన్లు మంజూరు కాలేదని విమర్శించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భూ భారతి పథకం పేరుతో భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా, భూభారతి సదస్సుల్లో సమర్పించిన దరఖాస్తులు ఇంకా పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు .అలాగే నివాస, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, నిర్ణీత సమయంలో పత్రాలు జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బిట్ల మహేష్, అసెంబ్లీ కో-కన్వీనర్ ఎర్ర సతీష్ రెడ్డి, ఖానాపూర్ సర్పంచ్ జైపాల్, ఉప సర్పంచ్ మహేష్, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, పోచగౌడ్, రాజేష్, మల్లేష్, శ్రీశైలం, శేఖర్, పాండు, జనార్దన్, సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రగతి ప్రణాళిక లక్ష్యం నెరవేరాలి

## అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశం



**మందమర్రి మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించిన ఆయన, గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.గ్రామ పర్యటనలో భాగంగా నర్సరీ, పారిశుధ్య పనులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, గ్రామంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.దేవాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన ఆయన, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు, శుద్ధమైన తాగునీరు సమయానికి అందేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులు, కూలీల హాజరు పట్టికలను తనిఖీ చేసిన ఆయన, గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలో పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీఓ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేల్ పై జరిగిన దాడికి నిరసన




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 17:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద మంగళవారం రోజు దళిత సంఘాలు మరియు బహుజన సంఘాలు కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై జరిగిన దాడినీ తీవ్రంగా ఖండిస్తూ మనువాదలు భావజాలానికి నిరసన తెలియజేసారు.ఈ నెల 12వ తారీకునాడు కౌపల్లి సత్యనారాయణ టిపిఎస్ఎస్సి అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ మాట్లాడుతూ బ్రాహ్మణులు చదివిన మంత్రాలలో ఏమి తిడతారో దీవిస్తారో ఎవరికి ఏం అర్థం కాదని చెప్పడం జరిగిందని దానిని ఆసరగా తీసుకొని కొంత మంది మనువాద శక్తులు తుంగతుర్తి ఎమ్మెల్యే ఇంటిపై భౌతికదాడులకు దిగడం భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి తూట్లు పోడిచిన వాళ్ళయినారు. ప్రజాస్వామ్యంలో అందరికీ బావ ప్రకటన స్వేచ్ఛ మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటదని దాన్ని అర్థం చేసుకొని తప్పొప్పులు ఉంటే చర్చించుకొని మాట్లాడుకోవచ్చు కానీ కోడిగుడ్లతో టమోటాలతో దాడి చేయడం అంటే యావత్ ప్రజానీకంపై మరియు దళితులపై దాడి చేయడమే అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మరియు దళిత సంఘాల నాయకులు భావిస్తున్నామని, తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము, ఖండిస్తున్నాము.ఒక దళిత ఎమ్మెల్యే అయినందుకేనా అని అతనికి యావత్తు దళిత బహుజన సంఘాల ప్రజలు అండగా ఉంటారని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే ఊరుకోమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బర్రె జాంగీర్, ఇటుకల దేవేందర్, నాగారం శంకర్, సిల్వర్ రమేష్, బండారు రవివర్ధన్, కర్ణాకర్, నల్ల కృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన మార్గదర్శకాలను తప్పనిసరి పాటించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



**చౌటుప్పల్, మార్చ్ 17, క్రైమ్ మిర్రర్ :** జనాభా గణన-2027 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, ఛార్జ్ అధికారులు , మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మంగళవారం చివరి రోజు జనాభా గణన--సెన్సెస్ 2027కు సంబంధించి చార్జి అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ... రెండు దశల్లో నిర్వహించే గణనను సమగ్రంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ ను కచ్చితంగా చేసినట్లయితే సెన్సెస్ పూర్తి అయినట్లే అని అన్నారు. బ్లాక్ ల వారీగా ఏర్పాటు చేసుకొని సులభతరంలో సెన్సెస్ చేయాలన్నారు. ప్రతి దశను క్షేత్రస్థాయిలో, పారదర్శకంగా సెన్సెస్ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జనాభా గణన సెన్సెస్ -2027 ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, సమగ్ర సమాచారం సేకరణపై దృష్టి పెట్టాలని అన్నారు .ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి అధికారి తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. డిజిటల్ విధానంలో జరగనున్న ఈ ప్రక్రియలో ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని చేర్చడంతో వారి వివరాలను తప్పకుండా నమోదు చేయాలన్నారు. అలాగే, ప్రజల సహకారం కూడా అత్యంత కీలకమని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జనాభా గణనకు ప్రజలను చురుకుగా భాగస్వాములను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,జిల్లా గణాంక అధికారి వెంకటరమణ,మున్సిపల్ కమిషనర్లు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చిల్లర్గి గ్రామంలో అఖండ హరినామ సప్తాహ ముగింపు

**పిట్లం, క్రైమ్ మిర్రర్ :** పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామంలో నిర్వహించిన అఖండ హరినామ సప్తాహ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా ముగిసింది.ఏడు రోజుల పాటు కొనసాగిన ఈఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు,కీర్తనలు చేస్తూ భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామమంతా హరినామ స్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ముగింపు రోజు ఉదయం మహిళలు నిండు బిందెలతో గోపాల గోపాల అంటూ ఊరేగింపుగా వెళ్లి గోపాల కళా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు హరినామ సంకీర్తనలతో పాల్గొని కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజలు, హారతులు, ప్రసాద వితరణతో కార్యక్రమం ఘనంగా సాగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాధా మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ....ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామస్థులకు, నిర్వాహకులకు వారు అభినందనలు తెలిపారు.

# ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన పదో తరగతి పూర్వ విద్యార్థులు


## మానవత్వాన్ని చాటుకున్న స్నేహం



**మర్రిగూడ, క్రైమ్ మిర్రర్ :** నాంపల్లిలోని ఒక గోదాంలో జరిగిన ఊహించని షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో తన ఇద్దరు చిన్నారులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పదో తరగతి మిత్రుడు తోకల యాదయ్యకు అతని తోటి విద్యార్థులు అండగా నిలిచారు. తమ స్నేహితుడి కుటుంబానికి జరిగిన ఈ తీరని నష్టాన్ని చూసి చలించిపోయిన పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి, తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని సేకరించి యాదయ్యకు అందజేశారు.?చదువుకున్న రోజుల్లో పెనవేసుకున్న స్నేహం కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాకూడదని, ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకోవడమే నిజమైన స్నేహమని ఈ సందర్భంగా వారు చాటిచెప్పారు. ఈ కష్ట సమయంలో యాదయ్య కుటుంబానికి ధైర్యం చెబుతూ, తమ వంతు చిన్న సాయం అందించిన ప్రతి ఒక్క మిత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు. తోటి మిత్రులందరూ కలిసి చేసిన ఈ ఆలోచన మరియు సాయం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఎండిపోతున్న వరిచేలు

## మేస్తున్న గొర్రెలు.. దిక్కుతోచని స్థితిలో రైతులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో వరిచేలు ఎండిపోతున్నాయి. భూమిలోని నీటి నిల్వలు తగ్గిపోతున్నందున పంటపొలాలు ఎండిపోతున్నాయని వాటిని గొర్రెలకు మేతగా ఉపయోగిస్తున్నారు. గ్రామంలోని రైతులు కొమిరెల్లి వెంకట్ రెడ్డికి చెందిన ఐదు ఎకరాల వరిపోలం, కొమిరెల్లి మల్లారెడ్డికి చెందిన ఏకరం వరిపోలం, తోలుపునూరి నర్సయ్య గౌడ్ కి చెందిన రెండు ఏకరాల వరిపోలం, కొమిరెల్లి జంగారెడ్డికి చెందిన రెండు ఏకరాల వరిపోలం, కొమిరెల్లి నరేందర్ రెడ్డికి చెందిన రెండు ఏకరాల వరిపోలం నీళ్లు లేకపోవడంతో పొట్టదశలో ఉన్న వరిచేలు ఎండిపోవడంతో రైతులు గొర్రెల మేతకు అమ్ముతున్న రైతులు. కనీసం వరి విత్తనాలు ఖరీదు కూడా రావటం లేదని ప్రభుత్వం అదుకోవాలని కోరుతున్నారు.



# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఎ÷-గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఎ÷-గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఎ÷-గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు. కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఎ÷-గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

## గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

అమరావతి:గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్,మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోందన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపాయా యని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేక పోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ

# అధికారపు మత్తులో నైతికత చిత్తు అవుతోందా?

**అధికారం ఈ రెండక్షరాల పదంలో ఎంతటి అయస్కాంత శక్తి ఉందో కదా! ఒక సామాన్యుడిని పాలకుడిగా మార్చే సత్తా దీని సొంతం. అధికారం లేనివాడు దాని కోసం అహర్నిశలూ తపిస్తాడు,అది చేతికి చిక్కినవాడు దాన్ని కాపాడుకోవడానికి, ఆ పీఠాన్ని వదలకూడదని ప్రాణాలకు తెగిస్తాడు.**

కానీ, ఈ అధికారపు వెలుగుల్లో మనిషిలోని నైతికత అనే దీపం ఏమవుతోంది? పదవీ వ్యామోహంలో పడి తన విలువలను, ఆదర్శాలను, కనీస మానవత్వాన్ని మనిషి కోల్పోతున్నాడా? లేక అధికారం అండతో తనలోని ఉత్తమ గుణాలను మరింత పదును పెట్టుకుంటున్నాడా? ఈ ప్రశ్న నేటి సమాజానికి అత్యంత అవసరం. చరిత్ర పుటలు తిరగేసినా, మనోవిజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనలు చూసినా అధికారం మరియు నైతికత మధ్య జరిగే ఈ ద్వంద్వ యుద్ధం ఎంతో ఆసక్తికరంగా కనిపిస్తుంది. ప్రముఖ దార్శనికుడు లార్డ్ యాక్టన్ ఒకానొక సందర్భంలో అన్న మాటలు నేటికీ అక్షర సత్యాలు అధికారం మనిషిని అవినీతిపరుడిని చేస్తుంది,సంపూర్ణ అధికారం మనిషిని సంపూర్ణంగా భ్రష్టుడిని చేస్తుంది. ఈ మాటల్లో ఎంతటి గంభీరమైన హెచ్చరిక ఉందో గమనించండి. అధికారం అనేది ఒక కూడలి వంటిది. అక్కడ నిలబడిన మనిషి ముందు రెండు దారులు ఉంటాయి. ఒకటి తన చేతిలోని శక్తిని జనశ్రేయస్సు కోసం, వ్యవస్థల ప్రక్షాళన కోసం ఉపయోగించే రాజమార్గం. రెండు అహంకారం, స్వార్థం, అవినీతి అనే ఊబిలోకి దిగిపోయే వినాశకర మార్గం. చాలామంది నాయకులు తమ ప్రస్థానాన్ని ఎంతో ఉదాత్తమైన ఆశయాలతోనే ప్రారంభిస్తారు. తొలినాళ్లలో ప్రజలకు చేరువగా ఉంటూ, వారి కష్టాలను తీరుస్తూ మంచి పేరు సంపాదించుకుంటారు. కానీ, కాలక్రమేణా ఆ అధికారపు మత్తు తలకెక్కుతుంది. ఎప్పుడైతే జవాబుదారీతనం తగ్గుతుందో, విమర్శించే గొంతులు నొక్కబడతాయో, అప్పుడు మనిషిలోని నైతిక స్పృహ మెల్లమెల్లగా కొడిగడుతుంది. ఇది కేవలం మాటలకే పరిమితం కాదు, ఆధునిక సైన్స్ కూడా దీన్ని ధృవీకరించింది.

అధికారం మనిషి మెదడుపై ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడానికి స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో 1971లో జరిగిన జింబార్డో జైలు ప్రయోగం ఒక క్లాసిక్ ఉదాహరణ. కొందరు సాదాసీదా విద్యార్థులను తీసుకుని, వారిలో కొందరిని జైలు గార్డులు గా, మరికొందరిని ఖైదీలుగా విభజించారు. కేవలం ఆరు రోజుల్లోనే ఆ గార్డులు అత్యంత క్రూరంగా ప్రవర్తించడం మొదలుపెట్టారు. అంటే, మనిషిలోని నైతికత కంటే అతను ధరించే ముసుగు లేదా అతనికి దక్కిన హోదా అతని ప్రవర్తనను శాసిస్తుందని ఈ ప్రయోగం తేల్చింది. మనోవిజ్ఞాన శాస్త్రంలో ౯ాశీషవతీ ౯ుaతీaసశీఞ (అధికార విరోధాభాస) అనే ఒక ఆసక్తికరమైన భావన ఉంది. డాకర్ కెల్ట్నర్ అనే శాస్త్రవేత్త ప్రకారం ఒక వ్యక్తి అధికారంలోకి రావడానికి మొదట అతనికి ఇతరులతో సహకరించే గుణం, సామాజిక స్పృహ, నైతికత అవసరం అవుతాయి. కానీ, తీరా అధికారం చేతికి చిక్కాక, అవే లక్షణాలు మటుమాయం అవుతాయి. న్యూరో సైన్స్ పరిశోధనల ప్రకారం, అధికారం అనేది మెదడులోని ఎంపతీ (జుఎజూథ్ష్తృఎ) అంటే ఇతరుల బాధను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుందట. దీనివల్ల అధికారి క్రమంగా నిర్దయుడిగా, తన స్వార్థమే పరమావధిగా ఆలోచించే వ్యక్తిగా మారిపోతాడు. చరిత్రను గమనిస్తే, అధికారం నైతికతను ఎలా నాశనం చేసిందో చెప్పడానికి హిట్లర్, స్టాలిన్, పోల్ పాట్ వంటి పేర్లు చాలు. వీరంతా ఒకప్పుడు ప్రజల కోసం, తమ దేశం కోసం పోరాడిన వారే. కానీ, పీఠం ఎక్కాక వారి అంతరంగం మారిపోయింది. లక్షలాది మంది ప్రాణాలను తీయడానికి కూడా వారు వెనుకాడలేదు. భారత చరిత్రలో కూడా బ్రిటిష్ వారిని గడగడలాడించిన ఎందరో నేతలు, స్వాతంత్ర్యం వచ్చాక అవినీతి పంకిలంలో కూరుకుపోయిన ఉదాహరణలు ఉన్నాయి. స్వజన పక్షపాతం, అరాచకం అనేవి అధికారపు నీడలో పెరిగే విషవృక్షాలు. అయితే, నాణేనికి మరోవైపు కూడా ఉంది. అధికారాన్ని నైతికతతో మేళవించి యుగపురుషులుగా నిలిచిన వారూ ఉన్నారు.కళింగ యుద్ధం తర్వాత జరిగిన మారణహోమాన్ని చూసి చలించిపోయి, తన అధికారాన్ని అహింసకు, ధర్మ ప్రచారానికి అంకితం చేశాడు. ఒక చక్రవర్తి తన తప్పును తెలుసుకుని నైతికత వైపు మళ్లడం అరుదైన విషయం. అమెరికా అంతర్యుద్ధం సమయంలో అధ్యక్షుడిగా ఉండి, బానిసత్వ నిర్మూలన కోసం తన అధికారాన్ని పణంగా పెట్టాడు. మానవ గౌరవమే అన్నిటికంటే మిన్న అని నిరూపించాడు. 27 ఏళ్ల జైలు జీవితం తర్వాత అధికారంలోకి వచ్చినా, తనను హింసించిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు. మన్నింపు, సమైక్యత అనే నైతిక విలువలతో దక్షిణాఫ్రికాను నడిపించారు. మన తెలుగు సాహిత్యం, పురాణాలు అధికారం గురించి ఎన్నో నీతులను బోధించాయి. రాజు ప్రజలకు సేవకుడు అన్నది మన ప్రాచీన ధర్మం. మహాభారతంలో ధర్మరాజు పాత్ర ద్వారా నైతిక అధికారానికి ఒక అద్భుతమైన నమూనాను నన్నయ మనకు అందించారు. పోతన భాగవతంలో ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశిపుడి అపరిమిత అధికారాన్ని ఎదిరించి, నైతికతకే పట్టం కట్టాడు. కానీ నేటి వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయి? రాజకీయాల్లో చూసినా, కార్పొరేట్ సంస్థల్లో చూసినా అధికారం ఉంటే ఏ తప్పు చేసినా చెల్లుబాటు అవుతుందనే భావన పెరిగిపోయింది. కులం, ధనం అనేవి అధికారానికి ఇంధనాలుగా మారుతున్నాయి. అధికారం ఉన్న వ్యక్తి చెప్పే అబద్ధం కూడా వేదవాక్కులా చలామణీ అవుతోంది, పేదవాడి నిజం గాలిలో కలిసిపోతోంది. ఈ వ్యవస్థీకృత అన్యాయం సమాజంలోని నైతిక విలువలను కుంగదీస్తోంది. అధికారపు వేడిలో నైతికత కరిగిపోకుండా ఉండాలంటే కొన్ని కఠినమైన చర్యలు అవసరం. అధికారం ఉన్న ప్రతి వ్యక్తి తన ప్రతి నిర్ణయానికి ప్రజలకు లేదా చట్టానికి సమాధానం చెప్పేలా ఉండాలి. పారదర్శకత ఉన్నచోట అవినీతికి తావుండదు. మొత్తం అధికారం ఒకే చేతిలో ఉంటే అది ప్రమాదకరం. అధికారాలను పంచడం వల్ల ఒకరిపై ఒకరికి పర్యవేక్షణ ఉంటుంది. చిన్నతనం నుండే నైతిక విలువలు, మానవీయత కలిగిన విద్యను అందించాలి. పునాది బలంగా ఉంటే ఏ పదవి వచ్చినా వ్యక్తిత్వం చెదిరిపోదు.అధికారాన్ని ప్రశ్నించే సత్తా ప్రజలకు ఉండాలి. ప్రజలు నిద్రపోతే పాలకులు నిరంకుశులు అవుతారు. నిరంతరం ప్రశ్నించే సమాజమే అధికారానికి నైతిక కవచం. అధికారం అనేది ఒక మనిషిని మార్చదు; అది అతనిలో నిద్రిస్తున్న అసలు రంగును బయటపెడుతుంది. లోపల మంచి ఉంటే అది సమాజానికి వెలుగునిస్తుంది, లోపల కుటిలత్వం ఉంటే అది విధ్వంసాన్ని సృష్టిస్తుంది. భారతీయ తత్వశాస్త్రం చెప్పిన ధర్మం అంటే ఇదే. ఫలితం కోసం కాకుండా, కేవలం ప్రజల శ్రేయస్సు కోసం తన బాధ్యతను నిర్వర్తించేవాడే నిజమైన నాయకుడు. అధికారం అనేది ఒక అమూల్యమైన ఆయుధం. దాన్ని నైతికత అనే ఒరలో ఉంచినంత కాలమే దానికి గౌరవం. లేదంటే అది పట్టుకున్న వాడిని, చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా నరికివేస్తుంది. అందుకే, అధికారం కంటే ముందు నైతికతను బలపరచుకోవడం ప్రతి మనిషికీ, ముఖ్యంగా నేటి యువతకు అత్యవసరం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# జగన్ కు ఆ కుటుంబం షాక్!

(మొదటి పేజీ తరువాయి)

గత కొంతకాలంగా పార్టీతో పాటు అధినేత వైఖరిపై మేకపాటి రాజమోహన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ తరుణంలో పార్టీలో ఉండడం కంటే బయటకు వెళ్లిపోవడమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

**మొన్నటి ఎన్నికల్లో ఓటమి..**

మొన్నటి ఎన్నికల్లో మేకపాటి రాజమోహన్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు సైతం వైసీపీ తరఫున పోటీ చేశారు. ఇద్దరూ ఓడిపోయారు. అయితే పార్టీలో కోటరీ నడుస్తోందని.. వారి మాటలను నమ్మి జగన్మోహన్ రెడ్డి భ్రమల్లో ఉన్నారు అంటూ సంచలన ఆరోపణలు చేశారు మేకపాటి. ఇకనుంచి భజన పరుల మాటలు నమ్మవద్దని కూడా సూచించారు.. అప్పటినుంచి మేకపాటి పార్టీకి గుడ్ బై చెబుతారని తెగ ప్రచారం నడిచింది. ఇంతలో జగన్మోహన్ రెడ్డిని మేకపాటి ఫ్యామిలీ మెంబర్స్ కలిశారు. దీంతో ఆ ప్రచారానికి తెరపడింది. అయితే ఇప్పుడు తాజాగా మరోసారి ప్రచారం మొదలైంది. పార్టీకి గుడ్ బై చెప్పడమే మేలన్న నిర్ణయానికి మేకపాటి రాజమోహన్ రెడ్డి వచ్చినట్లు తెలుస్తోంది.

**ఆ రెండు జిల్లాల్లో ప్రభావం..**

నెల్లూరు, ప్రకాశం జిల్లాలో మేకపాటి ప్రస్థానం ప్రత్యేకమైనది. 1983లో తొలిసారిగా ఉదయగిరి నుంచి పోటీ చేసి గెలిచారు మేకపాటి రాజమోహన్ రెడ్డి. తర్వాత ఆ ఫ్యామిలీ వెనుతిరిగి చూసుకోలేదు. ఆది నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే విపరీతమైన అభిమానం. అప్పటినుంచి రాజమోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డిని అనుసరిస్తూ వస్తున్నారు. తరువాత నరసరావుపేట ఎంపీ స్థానం నుంచి.. ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి.. నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి వరుసగా గెలుస్తూ వచ్చారు మేకపాటి. ఆయన కుటుంబం నుంచి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి, కుమారుడు గౌతమ్ రెడ్డి, మరో కుమారుడు సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుస్తూ వచ్చారు. మేకపాటి గౌతంరెడ్డి జగన్ క్యాబినెట్లో మంత్రిగా పనిచేస్తూ హఠాన్మరణానికి గురయ్యారు. అయితే గత కొంతకాలంగా పార్టీ అధినేత తీరుపై అసంతృప్తితో ఉన్నారు మేకపాటి. జగన్ వైఖరిలో మార్పు రాకపోవడంతో పార్టీకి గుడ్ బై చెప్పడమే మేలు అన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**తగిన ప్రాధాన్యం లేక..**

నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలామంది నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. 2019లో గెలిచేసరికి మేకపాటి గౌతమ్ రెడ్డికి తన మంత్రివర్గంలో చోటు ఇచ్చారు. అయితే ఆయన అకాల మరణంతో ఆ ఫ్యామిలీకి మరోసారి ఛాన్స్ ఇవ్వలేదు మంత్రివర్గంలో. అనిల్ కుమార్ యాదవ్, కాకాని గోవర్ధన్ రెడ్డి లాంటి నేతలకు ఎంతో ప్రాధాన్యమిచ్చి.. మేకపాటి ఫ్యామిలీని జగన్ పట్టించుకోలేదన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న ఇంకా కొంతమంది నేతల మాటలను జగన్ వింటున్నారు అన్నది రాజమోహన్ రెడ్డిలో ఉన్న కోపం. ఆ తీరు మార్చుకోవాలని బహిరంగంగానే చెప్పారు రాజమోహన్ రెడ్డి. అయినా సరే జగన్ వైఖరిలో మార్పు రాకపోవడంతో మేకపాటి ఫ్యామిలీ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. త్వరలో సైకిల్ ఎక్కడం ఖాయమని నెల్లూరు పొలిటికల్ సర్కిల్లో చర్చ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.



## మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి ఆశోక్ కుమార్**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సంక్షేమ కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని చౌడపూర్ మండలం సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన పురస్కరిచ్చుకుని మంగళవారం మండలం లోని ముస్లింలకు పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బట్టలను పంపిణి చేశారు.రంజాన్ పండగను ఆనందంగా జరుపుకోవాలని అక్కంక్షించారు. రంజాన్ పర్వదినం సోదరభావం ప్రేమ పరస్పర సహకారానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో సాగాలని వారు పేర్కొన్నారు.అలాగే మండలంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐక్యమత్యంతో ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యకారంలో చౌడపూర్ గ్రామ సర్పంచ్ పరిగి.నవీన్,ఎంపీడీఓ సోమలింగం,సూపరిండెంట్ రమేష్, ఆర్ఐ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్,హనుమంతు,మైనారిటీ అధ్యక్షులు రషీద్,రామాంజనేయులు,బాలరాజ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి నీ దర్శించుకున్న శంకర్ పల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శంకర్పల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్వేత పాండురంగారెడ్డి మంగళవారం ఉదయం 5:30 నిమిషాలకు నిమిషాలకు విఐపి బ్రేక్ దర్శనం చేసుకున్నారు. శ్వేతా పాండురంగారెడ్డి మాట్లాడుతూ. తమ ఇష్ట దైవాన్ని దర్శించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. మాడవీధులలో తిరిగి స్వామివారిని నామం నామస్మరణం చేసి స్వామివారి సన్నిధిలో కొంత సమయం గడిపారు. స్వామివారి ఆశిస్సులు మున్సిపల్ ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నారు.



# మేరీ మాత విగ్రహాన్ని తొలగించిన నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి

జిల్లాలో మతాల మధ్యన చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్న వారిని గుర్తించి కఠినమైన చర్యలను తీసుకోవాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్



**భువనగిరి, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** భువనగిరి మండల పరిధిలోని జమ్మాపురం గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న మేరీ మాత విగ్రహంపై దాడి చేసి, విగ్రహాన్ని తొలగించి, కింద పడేసి అవమానపరిచిన నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మతసామరస్యంతో అందరు కలిసిమెలిసి ఉంటున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో మతాల మధ్యన చిచ్చు పెట్టి మత సామరస్యాన్ని దెబ్బ తీయాలని ప్రయత్నం చేస్తున్న మతోన్మాద దుండగులను గుర్తించి వారిపై కఠినమైన చర్యలను తీసుకోవాలి పోలీసు యంత్రాంగానికి సూచించినారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని జమ్మాపురం గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మేరీ మాత విగ్రహంపై దాడి చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా, మండల నాయకత్వం, గ్రామ ప్రజలతో కలిసి విగ్రహాన్ని జహంగీర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో నివసిస్తున్న ప్రతి వ్యక్తి తమకు నచ్చిన మతాన్ని స్వీకరించి జీవించడానికి అవకాశం, హక్కు ఉన్నదని తెలిపారు. కానీ కొంతమంది మత ఉన్మాదులు దేశంలో మత ఘర్షణలు సృష్టించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రధానంగా దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ లైన ముస్లింలపైన, క్రైస్తవులపైన వారి యొక్క ఆరాధన కేంద్రాల పైన దాడులు, దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. క్రైస్తవ మతంలో అత్యంత భక్తితో కొలువబడే మేరీ మాత విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి దుండగులు ప్రయత్నించి మేరీమాత విగ్రహాన్ని కింద పడేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఇప్పటికే జమ్మాపురం గ్రామంలో ఉన్న మేరీ మాత విగ్రహంపై రెండుసార్లు దాడి చేయడం హేయమైన చర్యని దీనిని ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని వారు కోరారు. ఈ మధ్యకాలంలో బొమ్మలరామారం పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో కూడా మసీదుపై దాడి చేసి ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను మరియు మైకులను ఇతర వస్తువులను కూడా ధ్వంసం చేశారని తెలిపారు. మతసామరస్యానికి కేంద్రంగా ఉన్న భువనగిరి జిల్లాలో కొంతమంది మతోన్మాదులు, ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చు పెడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పోలీసు యంత్రాంగం మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయి విచారణ జరిపి, నిందితులను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జహంగీర్ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, సిపిఎం మండల కార్యదర్శి, చీమల కొండూరు గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, జమ్మాపురం గ్రామం సర్పంచ్ చిన్నబత్తిని లూర్దయ్య, తోగడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నబత్తిని బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, గ్రామ ఉప సర్పంచ్ విజయరాణి, ప్రజలు సరూప రాణి, సునీత, సుందరి, మరియమ్మ, జోసెఫ్, అంతోని, జార్జి, చిన్నయ్య, ప్రసాద్, సిస్టర్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ కంపెనీ బస్సు అదుపుతప్పి బోల్తా ..

పదిమంది కంపెనీ కార్మికులకు స్వల్ప గాయాలు..

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : లీ ఫార్మా కంపెనీకి వెళ్లే మార్గమధ్యలో మియాపూర్ దాటిన తర్వాత టాటా మోటార్స్ వద్ద అదుపుతప్పి బాచుపల్లి వెళ్లే బస్సు డివైడర్ను ఢీ కొట్టి వ్యతిరేక దిశలో బోల్తా కొట్టింది ఒక కార్మికునికి తల మీద బలమైన గాయం కాగా మిగతా పదిమందికి స్వల్ప గాయాలు అయినాయని సమాచారం అందిన కొద్ది సేపటికే మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బాచుపల్లి నుండి మియాపూర్ వెళ్లే వాహనాలకు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు నియంత్రించారు.

## మెయిన్ రోడ్డు నుంచి గాంధీ బొమ్మ వరకు రోడ్డు పూర్తి ఎప్పుడు?

వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు తప్పని ఇబ్బందులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మోత్కూర్-రాయిగిరి మెయిన్ రోడ్డు నుంచి గాంధీ బొమ్మ(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల)వరకు రెండు వరుసలా రోడ్డు నిర్మాణం చేపట్టి మధ్య డివైండర్లు ఏర్పాటు చేసి రోడ్డు ఈ చివర ఆచివర సీసీ రోడ్డు ఏర్పాటు చేసి మధ్యలో పూర్తి చేయనందున రోడ్డు వెంట వచ్చి పోయే బాటసారులకు వాహనాదారులకు దుమ్ము ధూళి వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నాను ఈ రోడ్డును సీసీ రోడ్డు పోసేటి అప్పుడు మాది క్రెడిట్ అంటే మాది క్రెడిట్ అని పోటీపడ్డారు. మరి ఇప్పుడు రోడ్డు పూర్తికానందున చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఈ పూర్తికాని రోడ్డుపైన ప్రతి రోజు ఉదయం సాయంత్రం వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని పోయించాలనీ ప్రజలు కోరుతున్నారు. ఈ నీటిని రోడ్డు కాంట్రాక్టర్ పోస్తాడా లేక గ్రామ సర్పంచ్ పోయిస్తారా లేదా మాజీ సర్పంచ్ పోయిస్తారా ఏవ్వరు వాటర్ పూర్తిగాని రోడ్డుపై నీటిని పోయించి ప్రజల ఇబ్బందులను, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లలోకీ వాహనాల రాకపోకలు వలన దుమ్ము చేరుకుని ఆనారోగ్యాలకు గురి అవుతున్నామనీ ఇరువైపులా ఇండ్ల వారు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుత సర్పంచ్ లేక తాజామాజీ సర్పంచ్ లేదా కాంట్రాక్టరా ఏవ్వరు ప్రజల ఇబ్బందులను తొలగించ గలరు అని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు కోరుతున్నారు.

# పారిశుద్ధ్యం పై అలసత్వం వద్దు: కలెక్టర్ హెచ్చరిక





**మంచిర్యాల మార్చి 17 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యతో కలిసి ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈలతో పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్లు, పన్నుల వసూలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల మొబిలైజేషన్ పెంచడంతో పాటు రహదారుల ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లీకేజీలను యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో 100 శాతం పన్నుల వసూలు లక్ష్యాన్ని సాధించాలని, ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి ప్రత్యేక బృందాలతో గ్రామాల్లో తనిఖీలు చేపట్టనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో కూడిన బృందాలు పారిశుధ్యం, పంచాయతీ నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నాయని తెలిపారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో గణపతి, డిఆర్డిఓ కిషన్,. హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపురంలో ఆధ్యాత్మిక జాతర

## స్వయంభూ శ్రీ గుండుమల్లన్న ఉగాది ఉత్సవాలకు అంకురార్పణ..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పచ్చని పందిళ్లు.. ఒగ్గు కథల సందడి.. ఎడ్లబండ్ల పోటీల హోరు.. వెరసి. గొల్లపల్లి మండలం తిరుమలాపురం (పిడి) గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తెలుగు వారి నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇక్కడ వెలసిన స్వయంభూ శ్రీ గుండుమల్లన్న స్వామి వారి వార్షిక జాతర మహోత్సవాలు నేటి నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. అధ్యక్షులు ఉస్కేమల్ల లచ్చయ్య ఆధ్వర్యంలో 'ఆధ్యాత్మిక చైతన్యం'? ఈ వేడుకలను గతంలో కంటే మిన్నగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అధ్యక్షులు ఉస్కేమల్ల లచ్చయ్య కంకణం కట్టుకున్నారు. వారి నేతృత్వంలో ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తుల శోభాయాత్రతో ఈ మూడు రోజుల వేడుకలకు లచ్చయ్య గారు శ్రీకారం చుట్టనున్నారు. ?గ్రామీణ పౌరుషానికి ప్రతీకగా ఎడ్లబండ్ల పోటీలు. ?జాతరలో ఆధ్యాత్మికతతో పాటు గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేశారు. మధ్యాహ్నం జరగనున్న ఎడ్లబండ్ల పోటీలు ఈ జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. విజేతలకు భారీ నగదు బహుమతులు (రూ. 21,116





వరకు) దాతల సహకారంతో అందజేయనున్నట్లు అధ్యక్షులు ప్రకటించారు.

**మూడు రోజుల వేడుకల సంక్షిప్త సమాచారం:**

?మొదటి రోజు: స్వామివారి శోభాయాత్ర ఉ ఎడ్లబండ్ల పోటీలు. ?రెండవ రోజు (19న): గోదావరి స్నానం, పచ్చని పందిరి కింద ప్రత్యేక పూజలు, ఒగ్గు కథల కాలక్షేపం. మూడవ రోజు (20న): భక్తిప్రపత్తులతో పట్నాలు, బోనాల సమర్పణ. మధ్యాహ్నం భారీ అన్నప్రసాద వితరణ, సాయంత్రం కళ్లు మిరుమిట్లు గొలిపే అగ్నిగుండాల మహోత్సవం. ఈ మూడు రోజుల పాటు తిరుమలాపురం ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లబోతోంది. భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఉస్కేమల్ల లచ్చయ్య మరియు గ్రామ ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

# బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయ అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటే : రామిడి శూరకర్ణ రెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అయినప్పటి నుంచి అనేకమైనటువంటి అవినీతి ఆరోపణలు వస్తూనే ఉన్నాయని ఆరోపించిన యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణ రెడ్డి. గతంలో అవినీతి అధికారులను ఎసిబి అధికారులు పట్టుకొని జైలు పంపించిన కూడా అవినీతి రోజురోజుకు పెరిగిపోతూనే ఉందని, ఎందుకంటే ఇక్కడ ఏసీబీకి దొరికిన అధికారులకు మళ్లీ ప్రమోషన్ రావడం అవినీతి పెరగడానికి ఒక ఉదాహరణగా చెప్పవచ్చని, గత ఆరు సంవత్సరాలుగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కులు, ప్రభుత్వ స్థలాలు, కుంటలు, చెరువులు, అక్రమ ఎల్ఆర్ఎస్ లు, అక్రమ డోర్ నెంబర్లు, సాధారణ బడ్జెట్లో అనేకమైనటువంటి అక్రమంగా నిధులు దారి మళ్లించడం వంటి విషయాలపై అనేకసార్లు అవినీతి ఆరోపణలు రావడం జరిగిందని, వీటన్నిటిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేయడం జరిగిందని, గత ఆరు సంవత్సరాలుగా కార్పొరేషన్ లో పనిచేసినటువంటి అధికారులపై, ప్రజాప్రతినిధులపై, కాంట్రాక్టర్లపై, తక్షణమే ఏసీబీ అధికారులు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రజాప్రతినిధులు, అధికారుల అవినీతిని వెలికి తీసి జైలుకు పంపిస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క అధికారిని కానీ ప్రజాప్రతినిధి గాని జైలుకు పంపించిన దాఖలు లేవని, ఈ అవినీతి ఆరోపణలో బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ఇద్దరు కలిసి కార్పొరేషన్ లో అవినీతిలో పాలుపంచుకుంటున్నట్టు స్పష్టంగా తెలుస్తుంది ఉందని, జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్లో నిన్న ఏసీబీ అధికారుల దాడులే దీనికి నిదర్శనమని, ఇప్పటికైనా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి అవినీతి పాల పాడుతున్న అధికారులపై వారిని ప్రోత్సహిస్తున్నటువంటి మాజీ ప్రజా ప్రతినిధులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రామిడి శూరకర్ణ రెడ్డి డిమాండ్ చేశారు.

# సందర్శకులను ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్ మరియు నృత్య ప్రదర్శన....



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్సవం ని డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో మార్చ్ 21 వరకు సందర్శకులకు అందుబాటులో నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. భారతదేశం లోని వివిధ రాష్ట్రాల నుండి హస్తకళాకారులు విచ్చేశారు . సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నాడు భాగానాగ్ శ్రీ బాలాజీ శిశయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, బ్రహ్మాంజలి, రామాయణ శబ్దం, ఝుమ్ ఝుమ్ తనను, లింగాష్టకం, భావములోన, అలరులు కురియగా, కృష్ణ దరువు, నర్తన గణపతిమ్, దుర్గాష్టకం, మరకత మణిమయ , ఆనంద తాండవం, శివ తాండవస్తోత్రం, దశావతార శబ్దం అంశాలను నిహారిక, దివ్య, మధులిక, లౌక్య, ఐర, కావ్య, హాస్య, ధన్వి, చార్విని, ఈశిత, లతికా, కైవ, వర్షిణి, వైష్ణవి, ఉత్పల, దీప్త మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఎమ్మెల్యే మందుల సామెలు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సనాతన హిందూ ధర్మాన్ని కించపరిచేలా వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ జాతీయ అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి లేకుంటే రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆంజనేయులు తెలిపారు.

# మీ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మా భూములు కట్టబెడతారా...?

## ఫార్మాసిటీ భూ బాధితులకు న్యాయం చేయాలి.. లంబాడిల పట్టా భూములను ప్రోబిటేడ్ నుండి తీసివేయాలి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి : మీ వర్గాలకు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మా భూములు కట్టబెడతారా.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవాత్ రాంబల్ నాయక్, ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ లు ప్రశ్నించారు. మంగలిగడ్డ తండా మరలకుంట వాయలికుంట తండా కుర్మిది తండా పోతు బండ తండ దాదాపుగా 18 తండాలకు సంబంధించిన గిరిజన రైతులకు సంబంధించిన గ్రీన్ ఫీల్డ్ రోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గిరిజనలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవ రాంబల్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ రాష్ట్ర గిరిజన నాయకులు కిషన్ నాయక్ గ్రామ ప్రజలు గిరిజన మహిళలు గిరిజన నాయకులు పాల్గొన్నారు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. గతంలో ఫార్మసిటీ పేరు



మీద 14 వేల ఎకరాల భూములను సేకరించిందని ఫార్మాసిటీని రద్దు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఫోర్త్ సిటీ పేరు మీద అభివృద్ధి కార్యక్రమాలను చేయడం కోసం మా లంబాడీల భూములను గుంజుకొని వారి వర్గాల కోసం దార దత్తం చేస్తున్నారని ప్రభుత్వానికి అవసరమా అని మా లంబాడీల ఉన్న కొద్దిపాటి పట్టా భూములను తీసుకొని ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టి ఆ భూములను పంచుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. అదే చుట్టుపక్కల గ్రామాలలో వారి కులాలకు సంబంధించిన భూములను ప్రోహిబిటెడ్ లిస్టుల నుండి తీసివేసి అక్కడ తండాలకు సంబంధించిన లంబాడీల భూములను ఎస్సీల భూములను బీసీల భూములను తీసుకొని వారి వర్గాలకు సంబంధించిన భూములను తీసివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వంలో వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి రాష్ట్రంలో లంబాడి భూముల పైన పడి వారి భూములను గుంజుకొని వారి వర్గాలను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కేటాయిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న కొంతమంది తమ అనుచరుల పేర్ల మీద వందల ఎకరాలు భూములను సంపాదిస్తుంటే మా గిరిజనుల దగ్గర ఉన్న ఎకరా రెండెకరాలు పట్టా భూములను కాజేయాలని ప్రయత్నం చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే గ్రీన్ ఫీల్డ్ రోడ్డు 330 ఫీట్ల సంబంధించిన రోడ్డును తక్షణమే రద్దు చేయాలని ఈ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఆనుకొని ఉన్న లంబాడీల పట్టా భూములను ప్రొహిబిటెడ్ లిస్టు నుండి తీసివేసి ఎవరి పేరు అయితే పట్టాలు ఉన్నాయో వారికి వారి పేరు మళ్లి చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విగ్రహాల పేరు మీద మమ్ములను ఏదో నమ్మించి మోసం చేయడం తప్ప మరొకటి కాదు.. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పనికిమాలిన చర్యలు మానుకోవాలని రాష్ట్రంలో లంబాడీలపై జరుగుతున్న అన్యాయం వారి భూములను కబ్జాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తండా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రీన్ ఫీల్డ్ రోడ్డు రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని మా పట్టా భూములు మాకు ఇచ్చేవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాంబల్ నాయక్, జర్పుల దశరథ్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు



## భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం....

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : మాదాపూర్ డివిజన్ లోని హరిజన బస్తీ లో ఈరాన్ వీరయ్య, యాదయ్య, నివాసం వద్దఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాదాపూర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ని ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, సుధాకర్, కుమార్, నరేష్ పెద్ద నరేష్, కే.కృష్ణ, లక్ష్మణ్,నరేంద్ర రెడ్డి,మరియు బస్తి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 17: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్. వీరివెంటా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంలో అధికారుల సూచనలు పాటించాలి

### మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ్మా రెడ్డి

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్): పండ్ల తోటల పెంపకంతో పాటు అధిక దిగుబడి కోసం ఉద్యానవన అధికారుల సూచనలు మరియు మెలకువలు పాటించాలని మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల్ గ్రామంలో పలువురు రైతుల అభ్యర్థన మేరకు మంగళవారం ఉద్యానవన అధికారులు గ్రామంలోని పలువురి పండ్ల తోటలను సందర్శించినట్లు తెలిపారు. ఈ మేరకు ఉద్యానవన విస్తరణ అధికారి శ్రవణ్ రైతులకు పండ్ల తోటల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జామతోట పరిస్థితిని పరిశీలించిన అధికారి, పంట దిగుబడిని మెరుగుపర్చడానికి మరియు నాణ్యతను పెంచడానికి పలు ముఖ్యమైన సూచనలు చేశారని, తోటలో నీటి నిర్వహణ, ఎరువుల వినియోగం వంటి అంశాలను పరిశీలించిన అధికారి, సమయానుకూలంగా ఎరువులు వేయడం, సేంద్రియ పద్ధతులను అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలియజేసినట్లు తెలిపారు. అలాగే పండ్లపై వచ్చే కీటకాలు, వ్యాధులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారని, తోటలో పాడైన లేదా వృద్ధాప్యానికి చేరిన కొమ్మలను తొలగించడం (ప్రూనింగ్) ద్వారా కొత్త కొమ్మల పెరుగుదల మెరుగుపడుతుందని, చెట్ల మొదటన వేయడానికి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని రైతులకు వివరించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మూడ అశోక్ కుమార్, మూడ వెంకటేష్ ఉన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### గుడిపాటి లక్ష్మీ నరసింహ

చిట్యాల క్రైమ్ మిర్రర్: కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (యం జి యన్ ఆర్ ఈ జి ఎస్) బలహీనపరిచే ప్రయత్నం చేస్తూ, మహాత్మా గాంధీ పేరును తొలగించే చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చిట్యాల మండలం చిన్నకాపర్తి, బోయగుబ్బ, తాళ్లవెల్లాం గ్రామాల్లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులతో సమావేశం నిర్వహించి కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్పు చేయాలనే దురుద్దేశంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు అందిస్తున్న నిధులను తగ్గిస్తూ, 60 శాతం కేంద్రం -- 40 శాతం రాష్ట్రం నిధులు ఇవ్వాలనే విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, కార్మికుల హక్కులను దెబ్బతీయడానికి మరియు వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పనులను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలన్నీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు



చేసే కుట్రలో భాగమని తెలిపారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో గిరిజనులు మరియు కార్మికులు ఉపాధి లేక వలస వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్న సమయంలో, యూపీఏ ప్రభుత్వం కామన్ మినిమమ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిందని వివరించారు. ఈ పథకాన్ని రద్దు చేయాలనే కేంద్ర ప్రభుత్వ కుట్రను తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామంలోని ఉపాధి కార్మికులు, రైతులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్టేట్ జాయింట్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, గాంధీ భవన్ బృందం సభ్యులు, బోయగుబ్బ వార్డ్ మెంబర్స్ బొమ్మగోని మంగమ్మ, ఉప సర్పంచ్ బొమ్మగోని లింగస్వామి,గండమల్ల అండాలు, అంతటి రాము, గురిజ గోపమ్మ, రెడ్డి మల్ల పరమేష్, సీనియర్ నాయకులు గురించి లింగస్వామి,రత్నారెడ్డి, ఎట్టయ్య, అంతటి శేఖర్,అంతటి గణేష్,నకరికంటి నరసింహ,శ్రీను, లింగస్వామి,ప్రశాంత్ చిన్నకపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్,బెల్లంకొండ లావణ్య, రఘు ,పల్లపు ప్రశాంత్, పొలిమేర దశరథ,వరికుప్పల చిరంజీవి,రూపాని గణేష్, మెట్టు వెంకటేశం ,జోగు సురేష్ సర్పంచ్,పానుగుల్ల సునీత,బుచ్చి రాములు,జనగం నరసింహ గౌడ్,పాను గుల్ల దశరథ,పానుగుల్ల ఆండాలు మారేసా,నీలం వెంకన్న,నల్లబెల్లి నరేష్,కొమ్మనపల్లి మల్లేష్,వీరమల్ల రమాదేవి రమా సామి,జోగు సందీప్ కుమార్,జోగు చిరంజీవి స్థానిక నాయకులు మరియు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# బాలింగ్ గౌతమ్ గౌడ్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

### పాల్గొన్న పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ ..

హాఫిజ్ పేట్ క్రైమ్ మిర్రర్ : రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్పేట్ లో సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినందించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా



జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆదేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు



# పారాక్వాట్ పచ్చని పల్లెల్లో మృత్యుపాశం..

## విరుగుడు లేని విషానికి 'నిషేధం 'ఎప్పుడు ?.. గడ్డి మందు కాదు.. ప్రాణాలను హరించే కాలకూట విషం!

**హైదరాబాద్, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** రైతన్న కష్టంతో పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు, నేడు ఒక భయంకరమైన విషపు నీడలో చిక్కుకున్నాయి. కలుపు మొక్కలను చంపడానికి వాడే పారాక్వాట్ అనే రసాయనం, కేవలం గడ్డిని మాత్రమే కాదు.. రైతన్నల ప్రాణాలను కూడా నిశ్శబ్దంగా బలి తీసుకుంటోంది. పొలాల్లో కొట్టే ఈ మందు, నేడు పల్లెటూరి ప్రాణాలకు ఒక ఉరితాడులా మారుతోంది. ఈ విషానికి విరుగుడు లేకపోవడం వల్ల, క్షణికావేశంలో దీనిని తాగిన వారు ప్రాణాలు కాపాడుకోలేక నరకయాతన అనుభవిస్తున్నారు. 70 దేశాలు ఇప్పటికే దీనిని తరిమికొట్టినా, మన దగ్గర ఇంకా విచ్చలవిడిగా అమ్ముతుండటం విచారకరం.

**క్షణికావేశం.. ఆపై మృత్యువుతో పోరాటం**

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి మనస్పర్థలు, అప్పుల బాధ లేదా కుటుంబ కలహాలు.. కారణం ఏదైనా కావచ్చు, క్షణికావేశంలో రైతు చేతికి చిక్కేది పొలంలో ఉండే ఈ గడ్డి మందే. నిస్సహాయత : "నన్ను కాపాడండి.. నా పిల్లలు ఏమైపోతారు?" అని బాధితులు ఆసుపత్రిలో వేడుకుంటున్నా, వైద్యులు సైతం ఏమీ చేయలేని పరిస్థితి.

**విరుగుడు లేదు :** ప్రపంచవ్యాప్తంగా ఈ విషానికి ఇప్పటికీ సరైన విరుగుడు కనుగొనబడలేదు. ఇది శరీరంలోకి వెళ్ళిందంటే మరణ శాసనం రాసుకున్నట్టే.

**ఊపిరిని బంధించే కర్కశత్వం**

**పారాక్వాట్ శరీరంలోకి ప్రవేశించాక అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తుంది:** పల్మనరీ ఫైబ్రోసిస్ : ఊపిరితిత్తుల కణజాలాన్ని రాయిలా గట్టిపడేలా చేస్తుంది. బాధితుడు స్పృహలో ఉన్నా, గాలి పీల్చుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతూ ప్రాణాలు వదులుతాడు.

**అవయవాల వైఫల్యం:** ఊపిరితిత్తులతో పాటు కిడ్నీలు, కాలేయం క్రమంగా కుప్పకూలుతాయి.




**నరకయాతన:** ఈ విష ప్రభావం వల్ల మనిషి వెంటనే చనిపోడు; రోజులు లేదా వారాల పాటు నరకాన్ని అనుభవిస్తూ మృత్యువు వైపు సాగుతాడు.

**ప్రపంచం వద్దన్నా.. మనకెందుకు ఈ మొండితనం?**

ఈ రసాయనం యొక్క తీవ్రతను గుర్తించి బ్రిటన్, స్విట్జర్లాండ్, చైనా, యూరోపియన్ యూనియన్ సహా సుమారు 70కి పైగా దేశాలు దీనిని పూర్తిగా నిషేధించాయి. మన దేశంలో కొన్ని పంటలకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, పత్తి, మిర్చి, మక్కజొన్న వంటి పంటల్లో విచ్చలవిడిగా వాడుతున్నారు. లైసెన్సు నిబంధనలు ఉన్నా, క్షేత్రస్థాయిలో నియంత్రణ లేకపోవడంతో ఇది కిరాణా కొట్టులో వస్తువులా సులభంగా లభిస్తోంది.

**నేలతల్లికి కూడా తీరని నష్టం** ఇది కేవలం మనుషులకే కాదు, పర్యావరణానికి కూడా గొడ్డలి పెట్టు జీవవైవిధ్యం: భూమిలో మేలు చేసే వానపాములు, సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది. కలుషితం: వర్షపు నీటితో కలిసి బావులు, చెరువుల్లోకి చేరి నీటి వనరులను విషతుల్యం చేస్తోంది. ఆహార భద్రత: పంటల ద్వారా ఈ రసాయన అవశేషాలు మనం తినే ఆహారంలోకి చేరి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. పరిష్కారం దిశగా అడుగులు కలుపు నియంత్రణకు పారాక్వాట్ ఒక్కటే మార్గం కాదు. సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయి:కలుపు తీసే చిన్నపాటి యాంత్రిక పరికరాలు . మల్చింగ్ పద్ధతులు మరియు అంతర పంటల సాగు. సహజ సిద్ధమైన కలుపు నివారణ పద్ధతులు.

**నియంత్రణ కాదు.. నిషేధమే శరణ్యం!**

తెలంగాణ ప్రభుత్వం పారాక్వాట్ విక్రయాలపై ఇటీవల కొన్ని ఆంక్షలు విధించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. కేవలం 'నియంత్రణ' తో సరిపెట్టుకుంటే చాలదు, 70 దేశాలు ఇప్పటికే తరిమికొట్టిన ఈ కాలకూట విషంపై 'సంపూర్ణ నిషేధం' విధించడమే సబబు. కఠిన చర్యలు: వ్యవసాయ అధికారుల రాతపూర్వక అనుమతి (లేనిదే ఏ ఒక్క లీటరు మందు కూడా విక్రయించకుండా విక్రయ కేంద్రాలపై ఉక్కుపాదం మోపాలి.ప్రత్యామ్నాయ సాగు: గడ్డి మందుపై ఆధారపడకుండా, కలుపు నివారణకు వాడే యాంత్రిక పరికరాలపై రైతులకు భారీగా సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలి.

**అవగాహన కల్పించాలి:** ఈ రసాయనం వల్ల కలిగే ప్రాణాపాయంపై గ్రామస్థాయిలో రైతులకు, వారి కుటుంబాలకు విస్తృత అవగాహన కల్పించాలి. పారాక్వాట్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మన అన్నదాతను, నేలతల్లిని కాపాడుకోగలం. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని, నియంత్రణల నుంచి నిషేధం దిశగా అడుగులు వేయాలి!

**జి. అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు**

# శ్రీరామనవమికి ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలవకుండా చర్యలు తీసుకోవాలి



### కూకట్ పల్లి రామాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** వచ్చే శ్రీరామనవమికి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్ పల్లి రామాలయంలో రాబోయే శ్రీరామనవమికి సంబంధించి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ శాంతిభద్రతలు అధికారులు పరస్పరం కోఆర్డినేషన్ చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే భక్తులకు మంచినీరు సౌకర్యం, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే శాంతిభద్రతల విషయంలో అనుక్షణం కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులు కూడా అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన మార్గంలో వెళ్లాలని కోరారు. దీనికి అనుగుణంగానే ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు నిర్మించాలని, అన్నదానం దగ్గర ఎటువంటి ఇబ్బంది జరగకుండా స్టాల్స్ ఎక్కువ ఏర్పాట్లు చేయాలని, సమీక్షలో ఆలయ అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శాంతిభద్రతలు, ట్రాఫిక్, మొదలగు అన్ని విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ చైర్మన్ తులసిరావు, సూర్యారావు, ఆనందరావు, అశోక్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక, ఆరోగ్యకరమైన ప్రారంభాలు - ఆశాజనక భవిష్యత్తులు కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి డిఎంహెచ్ఓ యశోద మేడం తో కలిసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్లో వివిధ భాగాలను సందర్శించి హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. అనంతరం సర్పంచ్ ని మండల వైద్యాధికారి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా, డాక్టర్ జోష్నా, వార్డ్ మెంబర్లు పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి గార్లు , క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గ్రామపంచాయతీ కారోబార్ పున్నం యాదగిరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 15 సిలిండర్ల పట్టివేత

### చిట్యాల మున్సిపాలిటీలో పౌర సరఫరాల శాఖ దాడులు.

### అక్రమంగా వినియోగిస్తున్న 15 సిలిండర్ల పట్టివేత,6ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు



**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల పట్టణంలో హోటల్లో దాబాలలో గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా జిల్లా పౌర సరఫరాల అధికారి పి వెంకటేష్ ఆదేశానుసారం మంగళవారం చిట్యాల పట్టణంలోని పలు హోటళ్లు,ధాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,రీఫిల్లింగ్ కేంద్రాలపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్,టాస్క్ఫోర్స్ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు.వాణిజ్య అవసరాల కోసం అక్రమంగా గృహ వినియోగ సిలిండర్లను వాడుతున్న కేంద్రాలే లక్ష్యంగా దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్న 15 గృహ వినియోగ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 6 ఏ సెక్షన్ కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.హైదరాబాద్కు చెందిన ప్రత్యేక టాస్క్ఫోర్స్ బృందం. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ఏ దీపక్,ఆర్ సైదులు గౌడ్,ఆర్ జ్యోతి, ఎస్.డి. ముబీన్,ఎస్ రవీందర్ రెడ్డి,ఎ సైదులు,కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా రోడ్ల శుభ్రతకు శ్రీకారం

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రోడ్ల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, రహదారికి అడ్డంగా ఉన్న పొదలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేగులగడ్డ స్వామి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సురక్షిత ప్రయాణం తమ ప్రాధాన్యతలలో ముఖ్యమని పేర్కొన్నారు. రోడ్లపై పెరిగిన మొక్కలు ప్రమాదాలకు దారితీసే అవకాశముండటంతో ముందస్తు జాగ్రత్తగా తొలగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వైష్ణవి, సిబ్బంది, అంతటి లింగస్వామి, కొండె ముత్యాలు,స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.





# సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో సత్తా చాటిన కానిస్టేబుల్ అశోక్

### సీపీ, డీసీపీ చేతుల మీదుగా పురస్కారం

**బాలానగర్, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో బాలానగర్ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో తన నైపుణ్యాన్ని చాటుకుని తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ డా. రమేష్ రెడ్డి, కానిస్టేబుల్ అశోక్ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రతిభను కొనియాడుతూ నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సీటీసీ ఏసీపీ గంగారాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహ రాజుతో కలిసి కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ నగదు పురస్కారం అందించి కీలక సూచనలు చేశారు. పోలీసులు ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నేర పరిశోధనలో ప్రతిభ చూపిన వారిని గుర్తించి గౌరవించడం వల్ల, తోటి సిబ్బందిలో కూడా ఉత్సాహం పెరుగుతుందని డిసిపి అభిప్రాయపడ్డారు.

# అంబీర్ చెరువు చెంత 'హైడ్రా' కవచం.. కబ్జాకోరులకు చెక్!

### ప్రగతినగర్లో రూ.కోట్ల విలువైన 9 ఎకరాల ప్రభుత్వ భూమి రక్షణ

### శ్మశానవాటిక, డంపింగ్ యార్డ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు

### హైడ్రా చర్యలపై స్థానికుల హర్షం

**కుత్బుల్లాపూర్, మార్చి 17 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, ప్రగతినగర్ పరిధిలో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు 'హైడ్రా' అధికారులు చెక్ పెట్టారు. అత్యంత విలువైన 9 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాల బారి నుంచి కాపాడి, దాని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. హైడ్రా తీసుకున్న ఈ కఠిన చర్యల పట్ల స్థానికుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే ప్రగతినగర్లోని అంబీర్ చెరువుకు ఆనుకుని ఉన్న 5 ఎకరాల శ్మశానవాటిక, అలాగే దాని పక్కనే ఉన్న మరో 4 ఎకరాల డంపింగ్ యార్డు స్థలం కొన్నాళ్లుగా ఆక్రమణలకు గురవుతోందంటూ స్థానికుల నుంచి అధికారులకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో, తాజాగా ఈ వ్యవహారం హైడ్రా దృష్టికి వెళ్లింది. స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా బృందాలు, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాయి. కూకట్పల్లి మండలంలోని బాగామేరి విలేజ్ సర్వే నంబర్ 103లో ఉన్న ఈ మొత్తం 9 ఎకరాల భూమిని ప్రభుత్వం శ్మశానవాటిక, చెత్త డంపింగ్ యార్డు కోసమే కేటాయించినట్లు అధికారులు పక్కాగా నిర్ధారించుకున్నారు. భూమికి సంబంధించిన స్పష్టత రావడంతో, కబ్జాదారుల ముప్పును శాశ్వతంగా అరికట్టేందుకు హైడ్రా చర్యలు చేపట్టింది. మొత్తం 9 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ (కంచె) వేయించింది. ఇందులో 5 ఎకరాలు శ్మశానవాటిక స్థలమని, మిగిలిన 4 ఎకరాలు ప్రభుత్వ స్థలమని స్పష్టం చేస్తూ, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అంబీర్ చెరువుకు ఆనుకుని ఉన్న ఈ పర్యావరణ కీలక స్థలాన్ని, ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూమిని కాపాడిన హైడ్రాకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగి ఫిర్యాదులు చేశాం, ఎవరూ పట్టించుకోలేదు. కానీ, హైడ్రా ఎంట్రీతో క్షణాల్లో మా సమస్యకు పరిష్కారం దొరికింది" అని ప్రగతినగర్ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# కండ్లలో కారం కొట్టి హవాలా డబ్బు దోచుకున్న దుండగులు

**24 గంటల్లో చేదించిన పోలీసులు... వారి వద్ద నుండి రూ. 77.39 లక్షల నగదు స్వాధీనం**

**కూకట్ పల్లి జోన్ డీసీపీ రీతిరాజ్**





**కూకట్ పల్లి, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి పరిధిలో సంచలనం సృష్టించిన రూ. కోటి దోపిడీ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి సహా నలుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 77.39 లక్షల నగదు, 39,195 ఫ్లైట్ టికెట్ల స్వాధీనం చేసుకున్నట్లు కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతీరాజ్ వెల్లడించారు. బహదూర్‌పురాకు చెందిన ఖుస్రోద్దీన్ తన యజమాని పంపిన హవాలా నగదుపై కన్నేసి, తన స్నేహితుడు ఒమర్ షరీఫ్ గ్యాంగ్‌తో కలిసి దోపిడీకి స్కెచ్ వేశాడు. గత రాత్రి కూకట్‌పల్లిలో కోటి రూపాయల నగదు తీసుకుని వెళ్తుండగా, ముందస్తు పథకం ప్రకారం నిందితులు వెంబడించారు. పిల్లర్ నం. 836 వద్ద రాగానే ఖుస్రోద్దీన్, అజీముద్దీన్‌ల కళ్లలో మిరపపొడి చల్లి నగదు తో పరారయ్యారు. అదే సమయంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో సిసిటిఎన్ఎస్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సిఐ సుబ్బారావుకు సమాచారం అందించారు. దీనితో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులు వదిలేసిన హోండా యాక్టివా ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో నిందితులు శంషాబాద్ విమానాశ్రయంలో ఉన్నట్లు గుర్తించి, వారు లక్నో పారిపోయేలోపే అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో ఒమర్ షరీఫ్, గౌస్ సద్దాం, హమీద్, ఖుస్రోద్దీన్ ఉన్నారు. పరారీలో ఉన్న మరో ఐదుగురి కోసం గాలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసులో బాధితుడిగా ప్లాన్ ప్రకారం వ్యవహరించిన ఖుస్రోద్దీన్ నే ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. డబ్బుల కోసం ఆశపడి ఇంత తతంగాన్ని నడిపించాడని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 24 గంటల వ్యవధిలో కేసును చేదించిన కూకట్ పల్లి, సిసిఎస్ పోలీసులను అభినందించారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

**యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్**

**కూకట్ పల్లి, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటారని ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలో రెండు వీధులలో డ్రైనేజీ లైన్ జామ్ అయ్యి సమస్యగా ఉందని కాలనీ ప్రజల సమాచారంతో, శేరిలింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశాలమేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాలనీలో పర్యటించి ఎయిర్ టెక్ యంత్రంతో, వాటర్ వర్క్స్ సిబ్బందితో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, ఖాజా, సూపర్వైజర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఇంద్రానగర్లో పాదయాత్ర నిర్వహించారు .ఇటీవల ముఖ్యమంత్రి కూకట్ పల్లి వచ్చిన సందర్భంలో ఇక్కడ సమస్యలపై స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు రమేష్ బస్తీలో పాదయాత్ర చేపట్టారు. ఇక్కడ డ్రైనేజీ లైన్, త్రాగునీరు, రహదారులు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కొత్తగా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని స్థానికులు రమేష్ కి విన్నవించారు. డ్రైనేజీ పైప్లైన్ కోసం గతంలోనే అనుమతులు లభించాయని అయితే ఈ పనులను మధ్యలో ఆపివేయడం జరిగిందని వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ అనుమతులు ఉన్నంతవరకు పనులను వెంటనే పూర్తి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు. కాగా ఈబస్తీ తో పాటు ఐడిపిఎల్ కు చెందిన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని స్థానికులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఐపీఎల్ భూములు కబ్జాపై ప్రభుత్వం ఇప్పటికే విచారణ చేపట్టిందన్నారు. విచారణ పూర్తయి నివేదిక రాగానే కబ్జాలో ఎవరున్నా ఎంతటి వారైనా పార్టీలకతీతంగా కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కబ్జా స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్ ,సోను ,పులి శివ గౌడ్, మధు, నరేందర్, తిరుపతయ్య, సత్యం, శంకర్ గౌడ్, ఏ రాజు, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సంత వేలం దక్కించుకున పందుల శ్రీను

**బుదవారం రోజు పశువుల సంత వేలం**

**1 లక్ష 69 వేల రూపాయలు**

**మునుగోడు మార్చ్ 17 క్రైమ్ మిర్రర్ :** మునుగోడు గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అధ్యక్షతన పశువుల సంత,కూరగాయల సంత వేలం వేయడం జరిగింది.జిల్లా పంచాయతీ అధికారి మునుగోడు మండల ప్రత్యేక అధికారి కరంటోతు శంకర్ నాయక్ సమక్షంలో జరిగిన వేలంలో కూరగాయల సంత వేలం పందుల శ్రీను 1 లక్ష 69 వేల రూపాయలు పాడి దక్కించుకున్నారు..పశువుల సంతకు అప్సెట్ ప్రైస్ రాకపోవడంతో బుదవారం వాయిదా వేయడం జరిగిందని సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి తెలిపారు..ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి,, ఎంపీవో కేదార్నాథ్, సిబ్బంది పాల్గొన్నారు..



## కాంగ్రెస్ సర్కార్ హామీలు అమలు చేయాలి



**తుర్కయంజాల్, మార్చి 17:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలంటూ జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణరెడ్డికి బీజేపీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందే అనేక హామీలు ఇచ్చారని, కానీ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశతో ఉన్నారన్నారు. రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులు చేసే దుస్థితి నెలకొన్నదన్నారు. భూభారతిలో ప్రజలు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, కొండ్రు పురుషోత్తం, నోముల కార్తీక్, బచ్చిగళ్ల రమేష్, మల్లెల ప్రేమ్‌సాయి, నందగిరి సురేష్, సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్‌లో వ్యభిచార గృహం పై దాడి నిర్వాకుల అరెస్ట్



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17:** అమీన్పూర్ లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార గృహం పై పోలీసులు మెరుపుదాడి చేసి సంచలనం సృష్టించారు. ఒక ఇంట్లో నడుస్తున్న ఈ వ్యభిచార దందాను ఛేదిస్తూ నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే... మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న అమీన్పూర్ ఇన్స్పెక్టర్ పి. నరేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది పంచుల సమక్షంలో హెచ్ఎమ్టి స్వర్ణపురి కాలనీ లోని ఇంటి నంబర్ 516 గల ఇంటిపై ఆకస్మిక దాడి నిర్వహించారు. సోదాల్లో జార్ఖండ్‌కు చెందిన పింటూ అన్సారీ అసలు సూత్రధారిగా బయటపడగా, వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఇద్దరు యువతులను ఉపయోగించి వ్యభిచార కేంద్రం నడుపుతున్నట్లు తేలింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన కస్టమర్లు రసిత్ శంకర్, అభిజిత్ బిస్వాస్ కూడా పోలీసుల వలలో చిక్కారు.ఈ సడెన్ ఆపరేషన్‌లో మొత్తం 5 గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పింటూ అన్సారీతో పాటు షిమా షేక్, మేమ్ఫుల్ ఖతూన్, రసిత్ శంకర్, అభిజిత్ బిస్వాస్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అమీన్పూర్‌లో వ్యభిచారం తొ పాటు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ కేసులో మరిన్ని లింకులు బయటపడే అవకాశం ఉందని, దర్యాప్తు కొనసాగుతోందని ఇన్స్పెక్టర్ పి. నరేశ్ తెలిపారు.




## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద హెల్ప్ ఏజ్ ఇండియా (ఎన్జీవో) ఆధ్వర్యంలో టెలి మెడిసిన్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరాన్ని మంగళవారం హెల్ప్ ఏజ్ ఇండియా చౌటుప్పల్ ప్రాజెక్టు హెల్త్ వర్కర్ బండారు నాగరాజుతో కలిసి గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల అవి పెద్ద వ్యాధులుగా మారుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా వృద్ధులు, పేద ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ శిబిరంలో సుమారు 70 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకోగా, డాక్టర్ దివ్యశ్రీ బీపీ, దయాబెటిస్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ బొడ్డు అవినాష్, హెల్ప్ ఏజ్ ఇండియా వాలంటీర్ కుడికాల శ్రీనివాస్, వార్డు సభ్యుడు రత్నం నాగరాజు, నాయకులు బత్తుల నర్సింహ, కత్తుల లింగస్వామి, మిద్దెల రామలింగయ్య, రెడపాక యాదయ్య, దోర్నాల యాదయ్య, బొబ్బల లక్ష్మారెడ్డి, గాదరి భిక్షం పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు**



**చౌటుప్పల్,మార్చి17, క్రైమ్ మిర్రర్ ::** ఈ యాసంగి సీజన్ 2025- 26 కు సంబంధించిన సంవత్సరానికి గాను రైతు భరోసా పథకం కింద రైతులకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దరఖాస్తులు అనగా 28-02-2026 వరకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. మరియు గతంలో పట్టా పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసా పొందని రైతులు కూడా దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తుకి కావలసిన పత్రాలు అప్లికేషన్ ఫామ్, పట్టా పాస్ పుస్తకం, ఆధార కార్డు ,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను జత చేసి తమకు సంబంధించిన రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారి కి అందజేయగలరు దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 25 -03-2026. చౌటుప్పల్ మండలంలో కొత్తగా పట్టా పొందిన రైతుల సంఖ్య 553 మంది ఉన్నారు. కావున ఈ రైతులందరూ 25వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## మానసిక వికాసానికి క్రీడల తోడ్పాటు

**హైదరాబాద్, మార్చి 17:** క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ అన్నారు. ఎర్రమంజిల్‌లోని ఇంజినీర్స్ భవన్‌లో ఏటీఏఈఈ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో విజేతలైన ప్రతిభ, జ్ఞానదీప్తి, రాము, వివేక్ తదితరులకు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సంతోష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్ణయ సామర్థ్యానికి, ఆరోగ్యకర పోటీ భావనకు క్రీడలు ఎంతో ముఖ్యమని.. ఈ ఉద్దేశంతోనే పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో సాగు, త్రాగునీటి సమస్యలు తీర్చాలి

## ఈ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత





**చౌటుప్పల్,మార్చి 17, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన డిండి ఎత్తిపోతల పథకం నీటి తరలింపులో ఇంజనీర్లు అనుసరిస్తున్న నిబంధనలు ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసేలా ఉన్నాయని ఇ ఎల్ వి ఫౌండేషన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గం లోని అన్ని మండలాల తాహసిల్దార్లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఏదుల రిజర్వాయర్ కు వచ్చే వరద నీటిని పంపిణీ చేసే విషయంలో ఇంజనీర్లు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.వట్టెం రిజర్వాయర్‌కు ఒక నీతి, ఏదుల రిజర్వాయర్ నుంచి వట్టెం రిజర్వాయర్‌కు 436 మీటర్ల ఎత్తు నుంచే నీటిని సరఫరా చేసేలా ఏర్పాట్లు చేశారని తెలిపారు.దేవరకొండ ప్రాంతాలకు నీరందించే డిండి కాలువకు మాత్రం 440 మీటర్ల ఎత్తు నుంచి నీటిని తీసుకోవాలని తప్పుడు సిఫార్సులు చేసి, ఈఎన్సీ చేత సంతకాలు చేయించారని ఆరోపించారు. ఏదుల రిజర్వాయర్ నుంచి 436 మీటర్ల వద్దే వట్టెంకు నీరు తరలిపోతే, రిజర్వాయర్ మట్టం ఎప్పటికీ 440 మీటర్లకు చేరుకోదని, దీనివల్ల డిండి కాలువలకు కేవలం మత్తడి నీరు మాత్రమే వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం రోజుకు అర టీఎంసీ నీరు రావాల్సి ఉండగా, ఈ నిబంధన వల్ల కేవలం 1500 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు . దీనివల్ల నిర్మించిన 30 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు వెక్కిరించే పరిస్థితి ఏర్పడుతుందని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. ఏదుల రిజర్వాయర్ నుంచి ఇరువైపులా వట్టెం, డిండి 436 మీటర్ల ఎత్తు నుంచే నీటిని విడుదల చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలను అందజేశామని తెలిపారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సన్మానించిన ప్రజలు



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు తమవంతు బాధ్యత వహించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాంబాగ్‌లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన వాటిని తొలగించడంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రత్యేక చొరవ చూపించారని రాంబాగ్, పాండురంగానగర్, హుడా కాలనీ, అత్తాపూర్, నందిముస్లాయిగూడ, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి, శాంతినగర్ ప్రాంతాల ప్రజలు మంగళవారం ఆయనను కలిసి సన్మానించారు. రాంబాగ్ రామాలయం, శివాలయం, కాలా హనుమాన్ దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూమిపై జరిగిన అక్రమణలను తొలగించడంలో ముందుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చొరవ, నాయకత్వం, పట్టుదలతో సంబంధిత అధికారుల ద్వారా అక్రమణలను తొలగించే చర్యలు తీసుకున్నారని ప్రజలు తెలిపారు. ఈ చర్యలు దేవాలయాల పరిసర ప్రాంతాన్ని, ప్రభుత్వ భూమిని రక్షించడంలో ఎంతో కీలకంగా నిలిచాయన్నారు. ప్రజల అభ్యర్థలను గౌరవించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థలు, స్థానిక ప్రజలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పని చేయడం వల్లే ఈ మంచి ఫలితం సాధ్యమైందని తెలిపారు. రాంబాగ్ పరిసర కాలనీల ప్రజలు కలిసి దేవాలయ పరిసర ప్రాంతాన్ని, ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాడం మధు, సామా ఇంద్రపాల్‌రెడ్డి, అమరేందర్, భాస్కర్‌గౌడ్, మిద్దెల సురేష్‌రెడ్డి, ఎన్.మల్లారెడ్డి, కొమురయ్య, విజయ్, మ్యాడం రామేశ్వర్‌రావు, వనం శ్రీరామ్‌రెడ్డి, కొలన్ సుభాష్‌రెడ్డి, రాజు, లకన్ తదితరులు పాల్గొన్నారు.



## పాడైన వాటర్ సంపు బోరు రిపేర్ చేయించిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనుంజయ్, మాజీ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్‌లు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోని పరిష్కార మార్గాలు చూపిస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనుంజయ్, మాజీ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్‌లు అన్నారు. లక్ష్మిగూడా రాజీవ్‌గృహకల్ప ఫేస్--1లోని వాటర్ సంపు బోరు రిపేర్ కావడంతో మంగళవారం వారు సందర్శించి పరిశీలించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చొరవతో కాలనీ ప్రజల తాగునీటి సమస్య పరిస్థితి గ్రహించి వెంటనే అధికారులను పిలిపించి బాగు చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరణమ్మ, తిరుపతిగౌడ్, బండారి యాదగిరి నేత, సిద్ధి రాములు, ఎండి వాజిద్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఏసీపీని కలిసిన సింగరేణి జీఎం



**మందమర్రి, మార్చి 17: క్రైమ్ మిర్రర్ :** బెల్లంపల్లి నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్‌ను మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా జీఎం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థ కార్యకలాపాలు, ఏరియాలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు విభాగంతో సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.సంస్థ భద్రత, స్థానిక సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ అందిస్తున్న సహకారానికి జీఎం ధన్యవాదాలు తెలిపారు.

# హైదర్ షాకోట్ వార్డ్ కార్యాలయంలో ఫిర్యాదుదారుడు పై అధికారుల బెదిరింపులు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన హైదర్ షాకోట్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో మంగళవారం ఇంటి నెంబర్ కొరకు అర్జీ పెట్టుకోవడానికి వెళితే. కార్యాలయంలో ఉన్న ఏఎంసి రమేష్ కుమార్ అర్జీ దారుడు పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దరఖాస్తు పత్రాలను విసిరి పడేశాడు అని ఫిర్యాదుదారుడు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన బంధువులకు సంబంధించిన ఇంటి నెంబర్ కొరకు హైదర్షకోట్ వార్డ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లానని అన్నారు. కార్యాలయంలో ఉన్న సిబ్బంది తమ ఉన్నతాధికారికి సూచించాలని తెలపడంతో. అక్కడే ఉన్న అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ కు ఇంటి నంబర్ల దరఖాస్తు పత్రాలను అందజేయడానికి వెల్లగా. అధికారి తనపై ఒక్కసారిగా గర్జిస్తూ తన పైకి లేచాడన్నారు. ఏకవచనంతో దుర్భాషలాడుతూ నీ ఫిర్యాదును తీసుకోను నీకు నచ్చిన చోట చెప్పుకో పో.. అని పత్రాలను కింద పడేసాడని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం అసభ్య ప్రవర్తన ప్రవర్తించకూడదని తెలిసిన కొంతమంది అధికారుల కారణంగా పూర్తి వ్యవస్థపై మచ్చ తెస్తున్నారన్నారు. ఈ విషయంలో జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు

# బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొక్కు తీర్చుకున్న

## గుండ్రాంపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహా గౌడ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహా గౌడ్ తన మొక్కు తీర్చుకున్నారు. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైతే శ్రీ రామలింగేశ్వరస్వామి గుట్టపైకి ఉన్న ప్రతి మెట్టుకు బొట్లు పెట్టుకుంటూ స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన చక్రరథోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా గుట్టపైకి మెట్టు మెట్టుకు బొట్లు పెట్టుకుంటూ వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా పార్వతి పరమేశ్వరుల మాస కళ్యాణోత్సవం

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయములో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు ,గ్రామ ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు..ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం కళ్యాణం నిర్వహించారు..శ్రీరామోజు మహేష్,బొల్లోజు శ్రీకాంత్,ప్రణీత్,చంద్రకళ ,శ్యామల,గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే బురిడి కొట్టిన ముఠా

## అమాయకులను టార్గెట్‌గా చేసుకోని మోసాలకు పాల్పడుతున్న నిందితులు

## ముఠా సభ్యులను అరెస్టు చేసి కటకటాల్లోకి పంపిన పోలీసులు

**గండిపేట(క్రైం మిర్రర్):** ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే వారిని బురిడి కొట్టించి మోసాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేశారు. రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ టాస్క్?ఫోర్స్? పోలీసులు నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎస్.విజయ్‌కుమార్ కరోనా సమయంలో ఆర్థిక సమస్యలు, 2021లో తిరిగి అదే వ్యాపారాన్ని ఎంచుకోని డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం బెంగళూరులో ఓ కార్యాలయం ఏర్పాటు చేసి అప్నా జాబ్ యాపును రూపొందించి దాని ద్వారా టెలికాలర్లను నియమించి ఆయుర్వేద మందులను అమ్మే పేరుతో ఉద్యోగాలు ఇచ్చాడు. మరికొంత మందితో కలిసి బీదర్, హైదరాబాద్, గుడిమల్కాపూర్, హైదర్‌గూడ తదితర ప్రాంతాలలో వ్యాపారాన్ని విస్తరింప చేశాడు. కాగా విజయ్‌కుమార్ మంజుల అనే మహిళ నుంచి కస్టమర్ మొబైల్ డేటాను కొనుగోలు చేసేవాడు. ఇందు కోసం ఆమెకు ఒక లక్ష ఫోన్ నెంబర్లు తీసుకునేందుకు పది వేల రూపాయలను ఇచ్చేవాడు. విజయ్‌కుమార్ ఆయా నంబర్లకు తమ టెలి కలర్స్? ద్వారా ఫోన్లు చేయించి 3500 రూపాయలకు సాంసంగ్ మొబైల్ ఫోన్ ఆఫర్ ఉందని చెప్పేవారు. ఇందుకు ఆకర్షితులైన అమాయక ప్రజలు ఫోను కొనుగోలు చేసేందుకు 3500 రూపాయలు చెల్లించేవారు. అనంతరం వారికి పోస్టల్ శాఖ బిఎస్పిఎల్ ఖాతా తెరిచి ఎస్ బ్యాంకును లింక్ చేసి మొబైల్ ఫోన్ స్థానంలో బ్లూతూత్ స్పీకపర్లు, హెర్బల్ ఉపత్పత్తులను వంటివి తక్కువ విలువైన వస్తువులను పంపించే వారు. ఇలా అమాయక ప్రజలను మోసం చేస్తూ 2021 నుంచి ఇప్పటి వరకు 38ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే బురిడి క్టొన ముఠా





అమాయకులను టార్గెట్‌గా చేసుకోని మోసాలకు పాల్పడుతున్న నిందితులు ముఠా సభ్యులను అరెస్టు చేసి కటకటాల్లోకి పంపిన పోలీసులు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే వారిని బురిడి కొట్టించి మోసాలకు పాల్పడుతున్న ముఠాన అరెస్టు చేశారు. రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ టాస్క్?ఫోర్స్? పోలీసులు నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎస్.విజయ్‌కుమార్ కరోనా సమయంలో ఆర్థిక సమస్యలు, 2021లో తిరిగి అదే వ్యాపారాన్ని ఎంచుకోని డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం బెంగళూరులో ఓ కార్యాలయం ఏర్పాటు చేసి అప్నా జాబ్ యాపును రూపొందించి దాని ద్వారా టెలికాలర్లను నియమించి ఆయుర్వేద మందులను అమ్మే పేరుతో ఉద్యోగాలు ఇచ్చాడు. మరికొంత మందితో కలిసి బీదర్, హైదరాబాద్, గుడిమల్కాపూర్, హైదర్‌గూడ తదితర ప్రాంతాలలో వ్యాపారాన్ని విస్తరింప చేశాడు. కాగా విజయ్‌కుమార్ మంజుల అనే మహిళ నుంచి కస్టమర్ మొబైల్ డేటాను

కొనుగోలు చేసేవాడు. ఇందు కోసం ఆమెకు ఒక లక్ష ఫోన్ నెంబర్లు తీసుకునేందుకు పది వేల రూపాయలను ఇచ్చేవాడు. విజయ్‌కుమార్ ఆయా నంబర్లకు తమ టెలి కలర్స్? ద్వారా ఫోన్లు చేయించి 3500 రూపాయలకు సాంసంగ్ మొబైల్ ఫోన్ ఆఫర్ ఉందని చెప్పేవారు. ఇందుకు ఆకర్షితులైన అమాయక ప్రజలు ఫోను కొనుగోలు చేసేందుకు 3500 రూపాయలు చెల్లించేవారు. అనంతరం వారికి పోస్టల్ శాఖ బిఎస్పిఎల్ ఖాతా తెరిచి ఎస్ బ్యాంకును లింక్ చేసి మొబైల్ ఫోన్ స్థానంలో బ్లూతూత్ స్పీకపర్లు, హెర్బల్ ఉపత్పత్తులను వంటివి తక్కువ విలువైన వస్తువులను పంపించే వారు. ఇలా అమాయక ప్రజలను మోసం చేస్తూ 2021 నుంచి ఇప్పటి వరకు 380 మందిని మోసం చేసి డబ్బులు గడించాడు. విశ్వసనీయ సమాచారం మేరకు శంషాబాద్ జోన్ టాస్క్? ఫోర్స్? పోలీసులు, రాజేంద్రనగర్ పోలీసులు సంయుక్తంగా రాజేంద్రనగర్ పోలీస్స్టేషన్ పరిధిలోని హైదర్‌గూడలో ఉన్న విజయ్‌కుమరా కార్యాలయంపై దాడి చేసి విజయ్‌కుమార్, శివకుమార్, ముద్దీన్, శశికాంత్ అనే నలుగునిని అరెస్టు చేశారు. వీరి నుంచి మానిటర్లు, లాప్‌టాప్స్?, ప్రింటర్లు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంజుల పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐలు నాగరాజు, ఎస్.శేషు, రవికుమార్, టాస్క్?ఫోర్స్? అధికారి ఇక్బాల్‌సిద్ధిఖి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన తాటి వెంకటేశం

**చౌటుప్పల్,మార్చ్ 17, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారంలోని ఎస్.ఎం, ఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం మున్సిపల్ నూతన పాలకవర్గంచే మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతాభినందన సభ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు తాటి వెంకటేశం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ను, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ లను శాలువతో ఘనంగా సన్మానించి వారికి, నూతన మున్సిపల్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీ ఇన్‌ఛార్జీ వెంకటరమణగుప్తను సన్మానించిన బీజేపీ నాయకులు



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల్లో ఉండే వారికి భారతీయ జనతా పార్టీలో ప్రాముఖ్యత పెరుగుతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు సూరెడ్డి వినయ్‌రెడ్డి అన్నారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీ ఇన్‌చార్జీగా నియమితులైన వెంకట్‌రమణగుప్తను మంగళవారం బాబుల్‌రెడ్డినగర్‌లో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమణ గుప్త 2001 సంవత్సరం నుంచి బీజేపీకి అంకితభావంతో సేవలందిస్తున్నారన్నారు. పార్టీ సిద్ధాంతాలు, నియమనిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఐటీ రంగంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తూనే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నిజాయితీ గల కార్యకర్తగా నిలిచారన్నారు. బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు అడికే రాజు, వై.నర్సురెడ్డి, బల్ల శ్రీనివాస్‌యాదవ్, గురుడి అంజి, కొండల వేణు, జోగు విజయ్, ప్రేమ్, మహేష్, వినోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పీరంచెరువులో రంజాన్ కా తోఫాల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### ఏబ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్‌కుమార్

**గండిపేట(క్రైం మిర్రర్):** పండుగలను ప్రజంతా కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం పీరంచెరువు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రంజాన్ ఈద్ కా తోఫాను ముస్లీం మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు ఉంటూ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారన్నారు. ఇది వారికి ఎంతో పెద్ద పండుగ అన్నారు. అందరు పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ సాదిక్, మహమ్మద్ అమిన్, షేక్ మక్బూల్, సయ్యద్ ఆలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## శివపురి కాలనీలో బీఆర్ఎస్ నాయకుల మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమంలో భాగడంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సీసీ రోడ్ల నిర్మాణ సమయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సరైన రక్షణ కల్పించకపోవడంతో ఎలుకలు పక్కలలో తవ్వి మ్యాన్‌హోల్స్?లో మట్టి చేరి తరచూ డ్రైనేజీ మురుగు బయటకు పారుతుందని అన్నారు. లే అవుట్‌లో స్పష్టంగా గుర్తించిన ఓపెన్ స్పేస్ ఉన్నప్పటికి గత మున్సిపాలిటీ, ప్రస్తుత సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదన్నారు. స్థానిక ప్రజలు చాలా కాలంగా కమ్యూనిటీ హాల్ నినర్మాణం కోసం డిమాండ్ చేస్తున్నారని వెంటనే ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోని ప్రహారీ ఏర్పాటు చేసి కమ్యూనిటీహాల్ నినర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్ నెంబర్ 2జె వద్ద ట్రాన్స్?ఫార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. గణేష్ మండపం వద్ద రోడ్ల మధ్య ఓర్‌హెడ్ కేబుల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ముల మలుపులో ఉన్న ట్రాన్స్?పార్మర్‌ల వలన ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నాయని, వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. క్రిస్టియన్ సమాధి స్థలంలో పూర్తిగా పరిశుభ్రత చేయడం లేదన్నారు. అలాగే శివపురి కాలనీలోని బుల్కాపూర్ నాలా చెత్తతో నిండిపోయి



పురజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. శివపురి కాలనీ సమీపంలో ఉన్న ఆర్టీఏ కార్యాలయం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలు, పిఆల్లలు రహదారిపై ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్టీఏ కార్యాలయాన్ని నివాస ప్రాంతం నుంచి ఇతర అనుకూల ప్రదేశానికి తరలించాలన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, నాయకులు కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జైరామ్, భానుచందర్, సుమనళిని, రాజేంద్రప్రసాద్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మంజు, దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్

### కంటి ఆపరేషన్ కి బయలు దేరిన మండల ప్రజలు

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృ మూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచ్చిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మంది పేద ప్రజలకు సేవాలాందిస్తున్నారు. అందులో భాగంగానే 15-03-2026 ఆదివారం రోజున నాంపల్లి మండలంలో ఉన్నటు వంటి 32 గ్రామపంచాయితిలలోని పేద ప్రజలకు కంటికి వైద్య పరీక్షలు అవసరమున్న వారిని మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో 800 మందికి కంటి వైద్య పరీక్షలతో పాటు ఇతర వ్యాధి నిరోధక పరీక్షలను కూడా నిర్వహించడం జరిగింది. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని కొంతమందిని వెంటనే పంపించడం జరిగింది. 116 మంది విజయవంతంగా కంటి వైద్య పరీక్షలు పూర్తిచేసుకుని రావడం జరిగింది. కంటి వైద్య పరీక్షలు నిమిత్తం మంగళవారం నాంపల్లి మండల కేంద్రనికి వచ్చిన వారికి భోజనం వసతి కల్పించి, రెండు బస్సుల ద్వారా 90 మందిని హైదరాబాద్ కు పంపించడం జరిగిందని, ఇంకా మిగిలిన 40 మందిని 23-03-2026 రోజున సోమ వారం పంపించడం జరుగుతుందని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి క్రైమ్ మిర్రర్ ప్రతినిధితో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల



వెంకటయ్య, నాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య గౌడ్, వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు, రెవెల్లి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి వెంకటయ్య, సీనియర్ నాయకులు వీరమల్ల సందీప్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, కోరే కిషన్, వడ్ల కొండ రమేష్, కామిశెట్టి యాదయ్య (చత్రపతి), గాదెపాక నాగరాజు... తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత అందరి బాధ్యత

**సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి**

**గుడుగుంట్లపాలెం గ్రామంలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**

**ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలి.. పాలకీడు మండల ఎస్ఐ కోటేష్**




**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాశీ అని పాలకీడు ఎస్సై కోటేష్ తెలిపారు.దీనిలో భాగంగా మంగళవారం మండల పరిధి గుడుగుంట్ల పాలెం గ్రామంలో సామాజిక భద్రత పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పౌరులు చట్టానికి లోబడి నడచుకోవాలని క్షణికావేశాలకు వెళ్లి గొడవలు పెట్టుకుని కేసుల పాలు కావద్దని కోరారు. గ్రామాల్లో కేసులు నమోదైతే అభివృద్ధి పథంలో నడవదని తెలిపారు. గ్రామ ప్రజలు ఆదర్శవంతంగా ఉంటూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని వాహనాలు అతివేగం నడపకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు అని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలకు గురవుతారని హెచ్చరించారు. అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దని అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ ద్వారా గాని సోషల్ మీడియా ద్వారా గాని వ్యక్తిగత వివరాలు అడిగిన డబ్బులు పంపమని కోరిన ఇలాంటివి చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్**

**హామీలు అమలు చేయకపోతే ఉద్యమమే... బీజేపీ నాయకులు**

**హామీల అమలు కోరుతూ తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ లకు వినతి**

**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల :** ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ హామీలు అమలు చేయకపోతే ఉద్యమమేనని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం నేరేడుచర్ల పట్టణ,మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత సాధారణ ఎన్నికల్లో గెలవడం కోసం హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చినాక హామీలను విస్మరించింది అని అందులో ప్రధాన హామీలు రైతు భరోసా,మహిళకు నెలకు 2500/-,గ్యాస్ సబ్సిడీ,ఆసరా ఫెన్షన్ ల పెంపు,ఉచిత గృహ వినియోగ విద్యుత్ వంటి అంశాలతో పాటు ప్రదానంగా నిరుద్యోగులకు నెలకు 1000/- ఫెన్షన్,ఉద్యోగాల భర్తీ లో వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం అలసత్వం వీడి ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాబోయే రోజులు బీజేపీ పెద్ద ఎత్తున ప్రభుత్వం పై ప్రజాపోరాటం చేస్తుందని బీజేపీ పట్టణ,మండల కమిటీలు ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఇట్టి హామీలు వెంటనే అమలు చేయాలని మండల కమిటి,పట్టణ కమిటి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి,చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,పల్లెపంగ వీరబాబు,జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,ఇతర జిల్లా,మండల,పట్టణ నాయకులు ఉరిమల్ల రామూర్తి,ఆకుల జగతయ్య,కొప్పు లక్ష్మి నారాయణ,కొప్పుల రాంరెడ్డి,నందిపాటి హిందూజా,కాంపెల్లి.నారాయణరెడ్డి,దేవిరెడ్డి నాగిరెడ్డి, అంజయ్య, కాల్వ సైదులు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.